

నేటి దినపత్రిక సూర్య ఉత్తరాంధ్ర

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం విజయనగరం శ్రీకాకుళం

గురువారం 25-4-2024 పేజీలు6




# జగన్ వెంట జన సముద్రం

## ఈ యాత్ర వైఎస్సార్‌సీపీ జైత్రయాత్రకు సంకేతం: సీఎం జగన్

శ్రీకాకుళం జిల్లా: ఈ యాత్ర వైఎస్సార్‌సీపీ జైత్రయాత్రకు సంకేతం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం శ్రీకాకుళం జిల్లా టెక్కలి వద్ద నిర్వహించిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర ముగింపు సభలో ఆయన ప్రసంగించారు. "సిక్కోలు జనం సింహాల్లా కదిలివచ్చారు. వైఎస్సార్ జిల్లా నుంచి శ్రీకాకుళం వరకూ జన సముద్రాలే కనిపించాయి. శ్రీకాకుళం జిల్లాలో జన సముద్రం కనిపిస్తోంది. డబుల్ సంచరీ కొట్టేందుకు మీరంతా సిద్ధమా?" అంటూ సీఎం పిలుపునిచ్చారు."జగన్‌కు ఓటేస్తేనే.. పథకాలన్నీ కొనసాగుతాయి. చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నింటికి ముగింపే. పేద ప్రజల గుండుచప్పుడే ఈ సిద్ధం సభ. మూడు పార్టీల కూటమి మోసాలకు చెంపచెళ్లు మనేలా సమాధానం చెప్పాలి. ఈ యాత్ర వైఎస్సార్‌సీపీ జైత్రయాత్రకు సంకేతం. జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ ముందుకే. 175కు 175 అసెంబ్లీ, 25కి 25 ఎంపీ సీట్లు గెలవాల్సిందే" అని సీఎం జగన్ పేర్కొన్నారు."రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరుకు జన సునామీ చూశాం. విద్యా, వైద్య, ఆరోగ్యం రంగాల్లో మార్పులు తీసుకువచ్చాం. గ్రామ స్వరాజ్యంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం. 58 నెలల్లో పేదల బతుకుల్లో వెలుగు నింపాం. మరో 18 రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయి.. మీకు మంచి జరిగి ఉంటే ఓటు వేయండని అడిగే ధైర్యమే సిద్ధం. మేనిఫెస్టోలో చెప్పిన హామీల్లో 99 శాతం నెరవేర్చాం. పొత్తులు పెట్టుకుని కుట్రలు చేస్తూ దిగజారిపోయారు. మంచి పనులు చేసానని చంద్రబాబు చెప్పుకోలేడు. అందుకే నన్ను తిట్టడమే చంద్రబాబు పని. ఇదొక రాజకీయం అవుతుందా చంద్రబాబూ.." అంటూ సీఎం జగన్ దుయ్యబట్టారఅబద్ధపు హామీలిచ్చి చంద్రబాబు ప్రజలను మోసం చేశారు. దోచుకోవడం, పంచుకోవడం వారి అలవాటు. మీ బిడ్డ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం చేశాం. ధనికులకు, పేదలకు వేర్వేరు చదువుల వ్యత్యాసం తుడిచివేశాం. డబుల్ సంచరీ కొట్టేందుకు మీరంతా సిద్ధం ఉండాలి. చంద్రబాబులాగా నేను మోసపు హామీలు ఇవ్వను. ఎన్నికలు కాగానే మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసిన చంద్రబాబు సంస్కృతిని చూశాం. చంద్రబాబు పేరు చెబితే ఒక మంచి పని కూడా

# ఉత్తరాంధ్ర ద్రోహి జగన్

ఏపి ఒక్కప్రాజెక్టునూ పూర్తి చేయలేదు

- అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

-2025 నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మిస్తాం

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు







విజయనగరం బ్యూరో ఏప్రిల్ 24(మేజర్ న్యూస్): ఉత్తరాంధ్ర ద్రోహి జగన్ అని ఐదేళ్లల్లో ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తిచేయలేకపోయాడని చంద్రబాబు విమర్శించారు. సాగు, తాగునీరు లేక ఉత్తరాంధ్ర ప్రజలు వలసలు వెళ్లిపోతున్నారని వలసలు ఆపేందుకు తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఉత్తరాంధ్రలో ఉన్న తారకరామతీర్థ ప్రాజెక్టును పూర్తి చేస్తానని చెప్పారు. పోలవరం పూర్తి చేసి అక్కడ నుంచి సుజల శ్రవంతి ద్వారా రైతులకు సాగు, తాగునీటిని అందిస్తామన్నారు. బుధవారం రాత్రి విజయనగరం, డెంకాడ మండలాల్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిసి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ 2025 నాటికి భోగాపురం ఎయిర్ పోర్టును పూర్తి చేసి స్థానికులకు ఉద్యోగవకాశాలు కల్పిస్తామన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా 169 దేవాలయాలపై, విగ్రహాలపైన దాడి చేశారన్నారు. రామతీర్థంలోని శ్రీరాముడు తరల నరికేశారని దీనిపై ప్రశ్నించిన తనపై కేసు కూడా పెట్టారని గుర్తు చేశారు. జగన్‌కు పవన్‌కు తేడా ఉందని జగన్ తన తండ్రి పేరు చెప్పుకుని రాజకీయాల్లోకి వచ్చి ప్రజలను పీడిస్తున్నాడని పవన్ రాష్ట్రం కోసం త్యాగం చేస్తున్నాడని చెప్పారు. రు. జగన్ తాను ఒక్కడినే

# చంద్రబాబూ.... నీ నోటికి అడ్డూఅదుపూ ఉండదా..?

- విశాఖ రాజధానిగా సమర్ధించని నువ్వు ఉత్తరాంధ్రపై నంగనాచి కబుర్లా..?- ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా జగన్ ఆలోచనలు
- ప్రజానాయకుడు జగన్‌పై నోటికొచ్చినట్లు మాట్లాడటం మర్యాద కాదు
- హెచ్చరించిన మంత్రి బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్ : టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు ఓటమి కళ్ల ముందు కనిపిస్తుంటే ఆయన నోటికి అడ్డూ అదుపు లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని విద్యా శాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ అన్నారు. విశాఖపట్టణంలోని ఎంపీ అభ్యర్థి ఝాన్సీ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ విశాఖ రాజధానిగా సమర్ధించని చంద్రబాబు ఉత్తరాంధ్రపై నంగనాచి కబుర్లు చెబుతున్నారని దుయ్యబట్టారు. ప్రజా నాయకుడు జగన్‌పై ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది మిగతా 2లో

# జగనన్నే జననాయకుడు

- వార్ వన్ సైడే, మన సీఎం జగనే.
- శ్రీకాకుళం అసెంబ్లీ అభ్యర్థి గా ధర్మాన ప్రసాదరావు నామినేషన్.
- వెనుకబడిన ప్రాంతం అభివృద్ధికి కట్టబడి ఉన్నాం నన్నే కాదు తిలక్ నూ గెలిపించండి కార్యకర్తల విశ్వాసం వృథాపోదు
- నామినేషన్ ఘట్టానికి తరలివచ్చిన కార్యకర్తలు,నాయకులు,పార్టీ శ్రేణులు



శ్రీకాకుళం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల పర్వంలో భాగంగా రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ ఘట్టంలో భాగంగా వాంబే కాలనీ దగ్గర కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఆయనేమన్నారంటే..గడిచిన మిగతా 2లో

# 2 'అసెంబ్లీ'లకు టీడీపీ ఇన్‌చార్జ్‌లు

పెందుర్తికి గండి.. దక్షిణానికి సుధాకర్

నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు





విశాఖపట్నం, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్ :హెూరా హెూరీగా ఎన్నికల ప్రచారాలు ఊపందుకున్న వేళ టీడీపీ ఇన్‌ఛార్జిలను నియోజక వర్గాల వారీగా నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె. అచ్చెన్నాయుడు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖ దక్షిణ నియోజకవర్గానికి చెందిన సీతంరాజు సుధాకర్‌ను అదే నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా నియమించారు. ఇప్పటి వరకూ దక్షిణ టీడీపీ ఇన్‌ఛార్జిగా ఉన్న గండి బాబ్జీని పెందుర్తి నియోజక వర్గానికి నియమించారు. దీంతో గత కొంత కాలంగా టీడీపీలో జరుగుతున్న ఇన్‌ఛార్జి వివాదాలకు తెరపడ్డట్టయ్యింది. ఇప్పటకే దక్షిణ నియోజక వర్గంలో ఆ ఇద్దరు నేతల మధ్య కార్యకర్తల్లో గందరగోళం నెలకొంది. తాజా నిర్ణయంతో కార్యకర్తలు ఊపిరితీసుకున్నారు. కాగా.. విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులుగా వున్న గండి బాబ్జి.. ఈ పదవిలో కూడా కొనసాగనున్నారు.

# నామినేషన్ల జాతరతో సందడే సందడే..!

-భారీ ర్యాలీలతో నామపత్రాలు దాఖలు చేసిన రాజకీయ పార్టీల అభ్యర్థులు

-రోడ్ షోలు, బహిరంగ సభలతో శ్రేణుల్లో ఉత్సాహం-నామినేషన్ల దాఖలుకు నేడే చివరి రోజు

జనసంద్రంతో సీఎం రమేష్ నామినేషన్ దాఖలు



జన ప్రభంజనం నడుమ వంశీకృష్ణ నామినేషన్



భారీ ర్యాలీతో పల్లా నామినేషన్





అదరహో అమర్‌నాథ్ నామినేషన్



అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ నామినేషన్

కోలాహలంతో అవంతి నామినేషన్





పూసపాటి అదితి గజపతి రాజు నామినేషన్ దాఖలు



పెందుర్తి కూటమి అభ్యర్థి పంచకర్ల నామినేషన్

ఎంవీవీ సత్యనారాయణ నామినేషన్





కోలాహలంగా జోగారావు, తనుజారాణి నామినేషన్లు

ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఎన్నికలకు కీలకమైన ఘట్టమైన నామినేషన్ల పర్వం చివరి అంకానికి చేరుకున్నాయి. ఈ నెల 25వ తేదీ నామినేషన్ల దాఖలుకు చివరిరోజు కావడంతో.. ఏడో రోజైనా బుధవారం మాత్రం అత్యధికంగా నామినేషన్ల దాఖలయ్యాయి. వైఎస్సార్‌సీపీ, ఉమ్మడి కూటమి అభ్యర్థులు పోటీపడి మరి నామినేషన్లను దాఖలుచేశారు. ఈ నామినేషన్ల దాఖలుతో ఉత్తరాంధ్ర జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. నామినేషన్ల దాఖలు సందడి మాత్రం జాతరను తలపించింది. కాగా, బరిలో దిగుతున్న వారంతా ఇప్పటికే దాదాపుగా నామపత్రాలు దాఖలు చేయగా, మిగిలిన వారంతా నామినేషన్లకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఆయా పార్టీల తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు స్వతంత్రులు, మద్దతుదారులు, అభిమానులతో కలిసి ర్యాలీగా వచ్చి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమాలకు హాజరవుతున్న ప్రధాన పార్టీల ముఖ్య నేతలు భారీ ర్యాలీలు, రోడ్ షోలు, బహిరంగ సభలతో శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్నారు.

(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

# ఉత్తరాన్ని ఉత్తమంగా అభివృద్ధి చేస్తా- మీలో ఒకడిగా ఆదరించండి



అక్కయ్యపాలెం,ఏప్రిల్ 23, మేజర్ న్యూస్: 25వ వార్డు ఎన్నికల ప్రచారంలో కె కె రాజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు 25 వ వార్డులో వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ ఆధ్వర్యంలో సీతంపేట దుర్గా గణపతి గుడి వద్ద నుండి ప్రచారం ప్రారంభించి కృష్ణుడు టెంపుల్, గొల్లవీధి, ఆంజనేయ స్వామి టెంపుల్ మిగతా 2లో

## కోదూరు,ప్రహరాజ పాలేంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి



2 లో

## వైసీపీని వీడి టీడీపీలోకి మరో సర్పంచ్

పద్మనాభం లో అధికార పార్టీకి మరో ఎదురుదెబ్బ

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గంటా



2 లో

# వార్ వన్ సైడ్

ఆడారికి పెరుగుతున్న జానదరణ

స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్న ప్రజలు

ఆనంద్ దే విజయం అంటున్న విశ్లేషకులు



విశాఖపట్నం, ఏప్రిల్ 24: పశ్చిమ నియోజకవర్గంలో వార్ వన్ సైడే అన్నట్టుగా వుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే గణబాబు పై ఉన్న ప్రజావ్యతిరేకం పశ్చిమ నియోజక వర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా మిగతా 2లో

## కొత్తపల్లి గీతకు గిరిజనం బ్రహ్మారథం



2 లో

గ్రామ గ్రామన హారతులు...తిలకం ఇంటింటికీ కి వెళ్లి వెళ్లి ఓట్లు అభ్యర్ధన

## జగనన్నతోనే భరోసా

- అందుకే నేడు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు
- ప్రత్యర్థుల ప్రలోభాలను తిప్పి కొట్టండి..
- 41 వార్డు ప్రచారంలో బొత్సా ఝాన్సీ, వాసుపల్లి



2 లో

# జన సునామీని తలపించిన అనకాపల్లి



2 లో

జన సునామీని తలపించిన అనకాపల్లి

విజయీ భవ సదస్సు విజయవంతం

ఎన్డీఏ కూటమి విజయంతోనే ఆంధ్రప్రదేశ్ కు భవిష్యత్తు

-కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్

## కొత్తపల్లి గీతకు
# గిరిజనం బ్రహ్మరథం

**అరుకు,ఏప్రిల్ 25, మేజర్‌న్యూస్ :** అరకు పార్లమెంట్ బిజెపి కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీత కు గిరిజన గ్రామాల్లో బ్రహ్మరథం పట్టారు. అడుగు అడుగున గీతకు హారతులు పడుతు బొట్టుపెట్టి వారి గ్రామాలకు ఆహ్వానించారు. సాలూరు నియోజకవర్గంలో అరకు పార్లమెంట్ ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిని కొత్తపల్లి గీత గారి ఎన్నికల ప్రచారం ఘనంగా ప్రారంభమయ్యింది. ప్రచారంలో భాగంగా మెంటాడ మండలం సంతపేట జంక్షన్ నుండి పలు వీధులగుండా నడుస్తూ ప్రజలతో మమేకమై కమలం గుర్తుకు ఓటు వేసి ఎంపీ గా గెలిపించి ప్రధాని నరేంద్ర మోది గారికి బహుమతిగా అందివ్వాలని కోరారు. ఈరోజు ఈ కూటమి ఏర్పడడం మనం చూస్తున్నాం కానీ,వైసిపి ప్రభుత్వ హయంలో మన రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి వెళ్ళిపోయింది ప్రస్తుతం మీరు చూస్తున్నారు. నియోజకవర్గంలో నేను ప్రతి మండలాన్ని టచ్ చేయాలనే సంకల్పించాను ప్రతి మండల్లోనూ నేను వెళ్లి మన ఉమ్మడి కార్యకర్తలతోటి కాసేపు ముచ్చటించి మీ అందర్నీ కలసి అక్కడున్న సమస్యలను, మనోభావాన్ని తెలుసుకోవడానికి ఇక్కడికి రావడం జరిగింది. ఎందుకంటే మీరందరూ కూడా నా లెక్క ప్రకారం మీరు కూడా కొత్తపల్లి గీత మరియు సంధ్యారాణి అని భావించి ఓటు వేయాలి. అంతేగాని మీరు వేరు నేను మీరు వేరు కాదని తెలిపారు. ఒకటే. కూటమి పార్టీలంత సైన్యంలా కదలి ఉమ్మడి పార్టీలను గెలిపించుకోవాలని అభ్యర్థించారు.

# జగనన్నతోనే భరోసా

**విశాఖపట్నంఏప్రిల్ 25, మేజర్‌న్యూస్ :**జగనన్న రావాలి... జగనన్న కావాలి అంటూ ఎక్కడ చూసిన ప్రజలు నిరాజనాలు పలుకుతున్నారని ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 41 వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, జే సి ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ ఆధ్వర్యంలో జ్ఞానాపురం జంక్షన్ రక్షణ గిరి వద్ద వ్యాకులమాత ఆలయం వద్ద ప్రార్థనలు అనంతరం ప్రచారం ప్రారంభించారు. ఆయా ప్రాంతాలలో ప్రతి గడపకు వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. అడుగడుగునా మహిళలు హారతులిస్తూ స్వాగతం పలికారు. అనంతరం మీడియాతో బొత్సా ఝాన్సీ మాట్లాడుతూ ఏ నోటవిన్నా జగనన్న మాట.. చాలా సంతృప్తిని ఇస్తుందన్నారు. మా ఇంట్లో అమ్మబడి వచ్చింది.. మా బాబుకు ఉద్యోగం వచ్చింది.. ఆరోగ్యశ్రీ ద్వారా మా పాప ప్రాణాలు కాపాడారు.. అంటూ వస్తున్న పాజిటివ్ రెస్పాన్స్ కి రెట్టింపు ఉత్సాహం అందిస్తుందన్నారు. ఇటీవల జగనన్న సిద్ధం బస్సు యాత్రకు అక్కచెల్లమ్మలు కిక్కిరిసిన జనసంద్రోహం వైసిపి ప్రభుత్వాన్ని మళ్లీ కోరుకుంటున్నారన్నారు. దక్షిణంలో వాసుపల్లి గణేష్ కుమార్ ని, విశాఖ ఎంపీ అభ్యర్థిగా తననీ గెలిపించి జగనన్న ఆశయానికి ప్రతి ఒక్కరు తోడుకావాలని కోరారు. విశాఖను అంతర్జాతీయ మహానగరంగా తీర్చిదిద్దడానికి జగనన్నను మరొకసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ దక్షిణంలో 41 వ వార్డు అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమం వైసీపీ ప్రభుత్వం అందించిందన్నారు. ప్రతిఫలంగా స్థానిక క్రిస్టియన్లు, అన్ని వర్గాల ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కోడిగుడ్ల పూర్ణిమ, శ్రీధర్ల సారథ్యంలో ఈ వార్డు నుండి అత్యధిక మెజార్టీ వస్తుందని వాసుపల్లి ధీమా వ్యక్తం చేశారు. దక్షిణ పరిశీలకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ్ మాట్లాడుతూ దక్షిణలో ప్రజలు వాసుపల్లికి బ్రహ్మరథం పడుతున్నారని, తప్పకుండా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఏర్పడి, దక్షిణం ప్రథమ స్థానంలో మెజార్టీ లభిస్తుందని తెలియజేశారు. విశాఖ మహానగరంగా మార్చడానికి అందరు సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ వైసిపి నాయకులు వేలంగిని రావు, లియోజి రావు, పాతరపల్లి సునీల్, దాలబోయిన మధు, రాజన శ్రీనివాస్, చుక్క శ్యామ్ సుందర్, అన్నపూర్ణ, దేవి, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వార్ వన్ సైడ్

(మొదటి పేజీ తరువాయి)

పోటీలో ఉన్న ఆదారి ఆనంద్ కుమార్ కి సానుకూలత పెంచింది. ప్రజానీకమంతా ఆదారికి చూపుతున్న అభిమానం చూస్తుంటే, వైసీపీ అభ్యర్థి ఆనంద్ విజయం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. వివిధ సంఘాలు స్వచ్ఛందంగా మద్దతు తెనుపుతున్నారు. సానుకూల పవనాలు వీస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఒక వైపు పశ్చిమ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్ కుమార్ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేస్తుండగా, మరో వైపు ఆదారి సతీమణి ఆదారి మాలతి, సోదరరీమణులు రమా కుమారి, సుజాత లు ప్రచారంలో మునిగిపోయారు. ఏ ఇంటిని వదలకుండా ఇంటింటికి వెళ్లి ఓటర్లను నేరుగా కలుస్తూ, అభ్యర్థి విజయానికి కృషి చేస్తున్నారు. 14 వార్డుల్లో ప్రతి గడపకి వెళ్తూ, ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, విద్య, వైద్య సేవలు గురించి వివరిస్తూ, ఎమ్మెల్యే గా ఒక్కసారి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

వైసీపీ లో చేరిన తరువాత...

జగన్ మోహన్ రెడ్డి పాలనా విధానాలు , సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి వైసీపీలో చేరిన నాటి నుండి పార్టీలో క్రియాశీలంగా ఉంటూ, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూసారు ఆదారి. పార్టీ చేపట్టిన జాబ్ మేళాలకు ఇతోదికంగా సాయం చేసిన ఆయన ఎంతోమంది నిరుద్యోగులకు, ఉద్యోగ అవకాశాలు కల్పించారు. జగనన్న అడుగులో అడుగేస్తు, ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలో ఆదారి చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు నియోజకవర్గం ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. నియోజకవర్గం ప్రజల్లో కూడా ఆదారికి ఒక్క ఛాన్స్ ఇద్దామన్న ఆలోచన ఉంద న్నది నిర్వివాదాంశం. ధనంపంచి ఓటర్లను ఆకర్షించడం చాలా మంది చేస్తుంటారు. కానినీ ప్రేమభిమనాలు పంచి ప్రజల అభిమానాలు, ఆప్యాయతలు సంపాదించడం అందరి వల్ల కాదు. అది ఒక్క ఆదారి వల్లే సాధ్యం అని నిరూపించారు. ప్రతి కుటుంబానికి తను ఒక కుటుంబ సభ్యుని వలే, వాళ్ళతో మమేకం అవుతూ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్నారు. అందుకే ఆదారి ఆనంద్ అంటే జనంలో క్రేజీ.

సిట్టింగ్ ఎమ్మెల్యే పై వ్యతిరేకిత :

కూటమి అభ్యర్థి గణబాబు వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యే గా వున్నారు. ఈ పది సంవత్సరాల్లో ఆయన చేసిన అభివృద్ధి ఏమీ లేదని స్థానికుల్లో ఆవేదన ఉంది. గతంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పనులు కూడా తన ఘనతగా చెప్పుకుంటున్న గణబాబు, నియోజకవర్గం ప్రజలను పూర్తిగా నిర్లక్ష్యం చేసారన్న ఆరోపణలు ఉన్నాయి. కరోనా, ఎల్ జీ పాలిమర్స్ వంటి విపత్తుల సమయంలో కనీసం పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. రెండు దఫాలు ఎమ్మెల్యే గా గెలిపించిన ప్రజల కష్ట సుఖాల్లో తోడుగా నిలబడలేదు సరిగా, విపత్కర పరిస్థితుల్లో మొహం చాటేయడం పై నియోజకవర్గ ప్రజలు పెదవి విరుస్తున్నారు.

సరైన సమయంలో..

ఈ క్రమంలో ప్రజలకు అండగా తానున్నానని ఆదారి ఆనంద్ కుమార్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రెండున్నరేళ్ళ క్రితం నియోజకవర్గం ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టారు. విద్య, వైద్యానికి సంబందించిన అవసరాలకు సొంత నిధులు ఇచ్చి ఆదుకు

## కోదూరు,ప్రహరాజ పాలేంలో
## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 23:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించాలంటే అది సీఎం జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు.మంగళవారం పాతపట్నం మండలం కోదురు, ప్రహరాజ పాలేం గ్రామాల్లో పాతపట్నం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలు గురించి వారికి వివరించారు. జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని దానికోసం మనందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎంఎల్ఏ రెడ్డి శాంతి కి అడుగడుగునా పుల వర్షం కురిపించారు ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షులు సవిరిగాన ప్రదీప్, సర్పంచ్ పనుకు నాగమణి మోహన్ రావు, ఎస్ టీ సెల్ జిల్లా అధ్యక్షులు గురాడి అప్పన్న,ఎంపీటీసీ కొప్పల గీత,ఏనుగుతల సూర్యం, కొండాల అర్జున్ రావు, తూలుగు ప్రవీణ్,పడాల గోపి, మజ్జి వరద రాజు, గోకవలస రాము, నూలు ఈశ్వర రావు వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జన సునామీని తలపించిన అనకాపల్లి

**అనకాపల్లి ,ఏప్రిల్ 25, మేజర్ న్యూస్**

విజయభవ ర్యాలీ, సమావేశం భారీ జన సందోహం మధ్య అనకాపల్లి పట్టణం జన సునామీగా మారి విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం ద్వారా ఆంధ్రప్రదేశ్ కు మంచి భవిష్యత్తు ఉందని అన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ పాలనలో భూ మాఫియా, లిక్కర్ మాఫియా, మైనింగ్ మాఫియా, ఇసుక మాఫియా తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థికంగా ఎంతగానో వెనకబడిపోయిందని అన్నారు. ద్వితీభవ ర్యాలీ సమావేశం ఉమ్మడి కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ఆధ్వర్యంలోబుధవారం సాయంత్రం సుంకరమెట్ట జంక్షన్ నుండి వివిధ సంస్కృతిక కార్యక్రమాలతో, జన సందోహం మధ్య నాలుగు రోడ్ల కూడలి వరకు సాగింది .తదుపరి నాలుగు రోడ్ల జంక్షన్లో నిర్వహించిన బహిరంగ సభలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ జాతీయ రహదారుల నిర్మాణానికి మోడీ ప్రభుత్వం ఐదేళ్లలో 58 కోట్లు ఖర్చుపెడితే ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే 3,600 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు నిర్మించారన్నారు. దక్షిణాదిలో ఐదు సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో ముందంజలో ఉండేదని ఇప్పుడు మాత్రం వైసిపి ప్రభుత్వం లో జగన్ వైఫల్యం కారణంగా చాలా వెనకబడిపోయిందని అన్నారు. ఆంధ్రపై మోడీకి ఉన్న ప్రేమ అభిమానాలతో 21 లక్షల32 వెల ఇల్లు మంజూరు చేస్తే జగన్ ప్రభుత్వం కేంద్రానికి ప్రధానిమోడీకి మంచిపేరు వస్తుందనే ఉద్దేశంతో ఇళ్లను మంజూరు చేయకుండా పేదలకు అన్యాయం చేశారని అన్నారు .అలాగే జల జీవన్ మి షిన్ కు కూడా 14వెల 334 కోట్లు మంజూరు చేస్తే తక్కువగా ఖర్చు చేసి ఆ పథకాన్ని అందరికీ అందకుండా చేశారని అన్నారు .2045 నాటికి భారతదేశం ప్రపంచంలో అన్ని రంగాల్లో నంబర్ వన్ స్థానంలో ఉండే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. సీఎం రమేష్ కు రాజ్యసభ సభ్యునిగా పనిచేసిన అనుభవం ఉందని ఇటువంటి వ్యక్తిని ఎంపీగా పంపిస్తే కేంద్ర ప్రభుత్వం తమ పూర్తి సహకారాలు అందించి ఏపీ మరియు అనకాపల్లి జిల్లా అభివృద్ధికి దోహతం చేస్తామని అన్నారు. సీఎం రమేష్ తో పాటు పార్లమెంటు పరిధిలోగల ఉమ్మడి కూటమి (జనసేన తెలుగుదేశం బిజెపి)ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకోవాలని రాజ్ నాథ్ సింగ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలు వచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కలగాలంటే ఉమ్మడి కూటమి అభ్యర్థుల విజయం ఎంతగానో అవసరమని అన్నారు. తనతో పోటీ చేసే ధైర్యం రాష్ట్రమంత్రి ముత్యాల్ నాయుడు కు లేకపోవడంతో తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని దీనిపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. తన సవాలను స్వీకరించి వైసిపి అభ్యర్థులతో చర్చకు రావాలని ముత్యాలనాయుడుకు సవాల్ విసిరారు. తనను ఎంపీగా గెలిపిస్తే అనకాపల్లి జిల్లాలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు నాగబాబు, ఎమ్మెల్యే ఉమ్మడి కూటమి అభ్యర్థులు కొణతాల రామకృష్ణ, చింతకాయల అయ్యన్నపాత్రుడు, బండారు సత్యనారాయణమూర్తి, అనిత సుందరపు విజయ్ కుమార్, కే ఎస్ ఎన్ రాజు,మాజీ ఎమ్మెల్సీలు దాడి వీరభద్రరావు, మాధవ్ ,మాజీ ఎమ్మెల్యే పీల గోవిందరావు సిఎం రమేష్ తనయుడు రిత్విక్ ,జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ,జిల్లా టిడిపి అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి
## టీడీపీలోకి మరో సర్పంచ్

విశాఖపట్నం, ఏప్రిల్ 24 :పద్మనాభం మండలంలో వైసీపీకి మరో షాక్ తగిలింది. ఉమ్మడి అభ్యర్థిగా గంటా శ్రీనివాసరావు పేరు ప్రకటించిన తర్వాత గ్రామాలకు గ్రామాలు వైసీపీని వీడి టిడిపి కండువాలు కప్పుకుంటున్నాయి. ఇప్పటికే అనేకమంది వైసీపీ ముఖ్య నాయకులు టిడిపిలోకి వచ్చేస్తుండడంతో ఆ పార్టీకి ఏం చేయాలో పాలు పోవడం లేదు. తాజాగా కృష్ణాపురం సర్పంచ్ మొకర భవాని బుధవారం టిడిపిలో చేరారు. భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ఎం.వి.పి. కాలనీలోని తన నివాసంలో ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ టిడిపి క్రమశిక్షణ గల పార్టీ అని, కష్టపడే ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని చెప్పారు. రాష్ట్రమంతా భీమిలి వైపు చూసేలా భారీ మెజారిటీ తీసుకురావాలని కోరారు.సర్పంచ్ భవాని సహా జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు, కో ఆపరేటివ్ బ్యాంక్ మాజీ అధ్యక్షుడు మొకర అప్పలనాయుడు (అన్నమయ్య), సీనియర్ నేత మొకర శ్రీనులు కూడా వైసీపీని వీడి గంటా సమక్షంలో టిడిపిలో చేరారు. వీరంతా ఆ పార్టీని వదిలి వచ్చేయడంతో కృష్ణాపురంలో వైసీపీ తుడిచి పెట్టుకుపోయినట్టయ్యింది. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కాళ్ల నగేష్ కుమార్, డి.గోపీబాబు, మాజీ సర్పంచ్ ఎస్.ఆచ్చినాయుడు, మాజీ ఎం.పి.టి.సి. బొడ్డు శ్రీను, కొవ్వాడ సర్పంచ్ కోన శ్రీనివాస్, మండల తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ల సత్యన్నారాయణ, సీనియర్ నాయకుడు ఎస్.పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తరాన్ని ఉత్తమంగా అభివృద్ధి చేస్తా-
## మీలో ఒకడిగా ఆదరించండి

(మొదటి పేజీ తరువాయి)

స్ట్రీట్, గణేష్ నగర్ ఆర్చ్, శివాలయం స్ట్రీట్, మూడు గుళ్ళు బ్యాక్ సైడ్, కనకమ్మ వారి వీధి, పద్మశాలి స్ట్రీట్, హరిజన వీధి , గాయత్రి నగర్, దుర్గ గణపతి స్ట్రీట్, గ్రీన్ గార్డెన్ అపార్ట్మెంట్, రాజేంద్రనగర్, హిందూ ముస్లిం కాలనీ, బి టి ఆర్ కాలనీ, రెల్లి వీధి,తదితర ప్రాంతంలో ఈ రోజు సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో స్థానిక ప్రజలు ఆయనకు అడుగడుగునా ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గత ఐదు సంవత్సరాలలో ఈ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కె కె రాజు గారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో నేను ఓటమి చెందిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి సహకారంతో సుమారు 400 కోట్ల పైబడి అభివృద్ధి పనులు చేసి మన విశాఖ ఉత్తర నియోజకవర్గాన్ని ఉత్తమ నియోజకవర్గంగా అభివృద్ధి చేశానని అన్నారు. ఈ ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే మరింత సేవ చేసి మీ అందరి ఆదరాభిమానాలు పొందుతానన్నారు .ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జి వి రవి రాజు, మరియు సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నే జననాయకుడు

(మొదటి పేజీ తరువాయి)

ఐదు సంవత్సరాలలో మనం అమలు చేసిన కార్యక్రమాలు పెద్ద ఎత్తున మధ్య తరగతి, బీద, బడుగు,బలహీన వర్గాలకు ప్రయోజనం చేకూర్చాయి. స్వాతంత్యం వచ్చిన తరువాత వారి అవసరాలు తీరక నిరాశ నిస్పృహల్లో ఉన్నటువంటి ఈ బీదవర్గాలు ఈ ఐదు సంవత్సరాలూ సంతోషంగా వారి ఆశలు నెరవేరే విధంగా,ఇలాంటి ప్రభుత్వాలు ఉంటే మేం కూడా అభివృద్ధి చెందగలం,అభివృద్ధి చెందినటువంటి సమాజంలో మేం కూడా సభ్యులం కాగలం అన్న విశ్వాసం ఈనాడు రాష్ట్రమంతా వ్యక్తం అవుతోంది.ఇలాంటి సందర్భాన జరుగుతున్న ఎన్నిక ఇది. మనం ఐదు సంవత్సరాలలో చేసిన పరిపాలనకు సంబంధించి ప్రజలు తీర్పు ఇచ్చే సమయం ఇది. సంక్షేమం,అభివృద్ధి ప్రధానంగా సాగిన ప్రభుత్వానికి ప్రజలు మరోసారి ఆదరించేందుకు సిద్ధంగా ఉన్న సమయం ఇది. గడిచిన కాలంలో ఉన్నటువంటి ప్రభుత్వం అన్ని వర్గాలకూ వ్యతిరేకంగా ధనవంతులకు కొమ్ముగాసి,లంచగొండి వ్యవహారాలతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించినటువంటి విషయం మీ అందరికీ తెలుసు. మనం మన ప్రాంతానికి సంబంధించి పరిపాలన రాజధానిని విశాఖపట్టణంలో పెట్టాలని కోరాం. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి అంగీకరించి విశాఖపట్టణమే పరిపాలన రాజధాని మళ్లీ మన ప్రభుత్వం వస్తే చేస్తానని కూడా మాట ఇచ్చారని కూడా మీ అందరికీ విన్నవిస్తున్నాను.తద్వారా తరతరాల నుంచి వెనుబడ్డ ఈ ప్రాంతాల అభివృద్ధిని సాధిస్తుందని మనం అంతా నమ్ముతున్నాం. ప్రపంచ వ్యాప్తంగా వచ్చినటువంటి పెట్టుబడులు,దేశవ్యాప్తంగా వచ్చినటువంటి పెట్టుబడులు విశాఖ పరిసర జిల్లాలలో ఉన్నటువంటి ప్రాంతాలలో పెట్టుబడులు వచ్చి ఉద్యోగాలు, పిల్లలకు ఉన్న సంపదలు పెరిగి అందరి ఆర్థిక స్థితిగతులు పెరుగుతాయని మీ అందరికీ విన్నవిస్తున్నాను. మీ అందరికీ ఒకటే మాట శ్రీకాకుళం నియోజకవర్గంలో గడిచిన ఐదు సంవత్సరాలలో ఇరవై వేల ఇళ్లకు భూమిని కొని ఇవ్వడం జరిగింది. సంబంధింత పట్టాలు అందించాం. చదువుకు నోచుకోని పిల్లలకు అవసరం అయినటువంటి అన్ని సదుపాయాలూ ఇచ్చి,ఆ బిడ్డలను చదివించి పెద్దవాళ్లను చేసి వారిని కూడా ఈ సమాజంలో గౌరవం అయిన స్థానానికి తీసుకుని రావడానికి మన ప్రభుత్వం కృషి చేస్తుందన్న విషయం మీకు నేను చెప్పనక్కర్లేదు. మన జిల్లా అభివృద్ధిని తీసుకుంటే టెక్కలిలో మూలపేట వద్ద పోర్టు నిర్మాణం జరుగుతోంది.మరో ఆరు మాసాలలో ప్రపంచంలో ఏ పట్టణంతో అయినా సముద్ర తీర మార్గం ద్వారా శ్రీకాకుళం 75 సంవత్సరాల తరువాత మొదటి సారి ప్రపంచంతో కనెక్ట్ కాబోతుందని తెలియజేస్తున్నాను. బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్,మన హెడ్ క్వార్టర్స్..లో అక్కడ హాస్పిట ల్,ఇక్కడ కలెక్టరేట్, ఉద్దానంలో తీసుకుంటే మంచినీటి ప్రాజెక్టు,పలాసలో తీసుకుంటే మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్, ఊరురా స్కూల్స్,ఊరూరా సెక్రటేరియట్ బిల్డింగ్స్,వెల్నెస్ సెంటర్స్..ఏర్పాటు చేశాం. అభివృద్ధి జరగలేదని చంద్రబాబు నాయుడు అందరికీ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు.మేం చెప్పిన కార్యక్రమాలలో ఒక కుటుంబానికి కానీ ఒక గ్రామానికి కానీ ఒక జిల్లాకు కానీ ఈ రాష్ట్రానికి 2014 నుంచి 19 వరకూ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కటి అయినా మీరు చేయగలిగారా .. ఉంటే రుజువు చూపించండి అని ఈ సందర్భంగా సవాల్ విసురుతున్నాను. అనేక సార్లు ఈ నియోజకవర్గంలో గెలిపించినటువంటి మీకు ఇంకొక గెలుపుగా గొప్ప విషయమేమీ కాదు. ఇవాళ జరిగినటువంటి నామినేషన్ ప్రక్రియ చూస్తే వార్ వన్ సైడే ఉందని తేలిపోయింది. మే 13న ఎన్నిక జరుగుతుంది. ఇదే సందర్భంగా మన పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న పేరాడ తిలక్ మంచి మిత్రుడు,మన అనుచరుడు,మనందరికీ కావాల్సినటువంటివాడు. ఆయనకు కూడా ఓటు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులివురునీ గెలిపించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అనేక ప్రాంతాల నుంచి కార్యకర్తలు,పౌరులు,సోదరీమణులు పార్టిసిపేట్ చేయడానికి అన్ని డివిజన్లు నుంచి వచ్చారు. వారు రావాడానికి ఏర్పాట్లన్నీ నాయకులందరూ చేసి ఇవాళ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ.. కార్యకర్తల విశ్వాసం ఎన్నటికీ వృథాపోదు. ఈ నెల 13 వరకూ మీ ఉత్సాహాన్ని ఇలానే కొనసాగించాలని మీ అందరినీ కోరుకుంటున్నాను. అని ధర్మాన పేర్కొన్నారు.

# చంద్రబాబూ.... నీ నోటికి అడ్డూఅదుపూ ఉండదా..?

(మొదటి పేజీ తరువాయి)

లేదని హెచ్చరించారు.

మంత్రి బొత్స ఇంకా ఏమన్నారంటేః

ఓటమి తెలిసే.. చంద్రబాబులో అసహనంః

– చంద్రబాబు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడు. ఆయన భాష, మాట్లాడే తీరును చూస్తే ప్రజలు అసహ్యించుకుంటున్నారు. రాజకీయం అనుభవశాలిగా చెప్పుకుంటూనే కంట్రోల్ తప్పి మాట్లాడుతున్నాడు. ముఖ్యమంత్రిని పట్టుకుని నెత్తిమీద అర్ధరూపాయి పెడితే దమ్మిడీకి కొనరంటున్నాడు. స్పీకర్‌నైతే రకరకాల పేర్లతో పిలుస్తాడా..? అసలెందుకు అంత సహనం కోల్పోయి మాట్లాడుతున్నాడు..? రాజకీయాల్లో ఎన్నికలు వస్తూపోతూ ఉంటాయి. నాయకులుగా గెలుస్తాం. ఓడతాం.. అయితే, తాను, తన కూటమి ఓడిపోబోతుందని తెలిసి అంత సహనం కోల్పోయి నోటికేదొస్తే అది మాట్లాడితే ప్రజలు హర్షిస్తారా..? అతను ఏమనుకుంటున్నాడు.? ప్రజలు ఛీకొట్టే విధంగా మాట్లాడటానికి అతను సిగ్గుపడాలి.

వెన్నుపోటు రాజకీయాల్లో నీకన్నా నీచుడెవడు..?

నీచుడంటే ఎవరు..? పిల్లనిచ్చిన మామను వెన్నుపోటు పొడిచి అతని అధికారం లాక్కుని.. పార్టీని, పార్టీ జెండాను హస్తగతం చేసుకున్నోడు ఏమవుతాడు..? ఆ మామ తాలూకూ చావుకు కారణమైన వాడివి నువ్వు.. మరి, నిన్నేమని సంభోధించాలి..? నీచుడనాల్నా.. అంతకన్నా పెద్ద మాట ఇంకేమైనా ఉందా..? దీనికి చంద్రబాబే సమాధానం చెప్పాలి.

ఓటుకు కోట్లు కేసులో పారిపోయి వచ్చింది అందుకేగా..?

– రాజకీయ నేతల తలల మీద ఎంత పెట్టాలో.. ఏ రకంగా వాళ్లను కొనాలో.. బేరాలకు లొంగే నేతల గురించి కొలమానం నీకు తెలుసు. అంతమాత్రానా అందర్నీ వేలం పెడతానంటే ఎలా కుదురుతుంది..? మరి, నీకు అంత సామర్థ్యం ఉండబట్టే కదా.. హైదరాబాద్ నుంచి ఇక్కడకు పారిపోయి వచ్చింది..? ఓటుకు కోట్లు కేసులో నువ్వు చేసింది ఇదేనని అందరికీ తెలుసుకదా..? అతెందుకు.. అసలు, నీ తల మీద ఉన్న విలువెంతో నీకు తెలుసా..? నువ్వొక చెల్లని కాసు అనేకదా.. నిన్ను 2019లో ప్రజలు ఓడించి మూలన కూర్చొబెట్టారు. అలాంటి నువ్వు.. ప్రజా మద్దతుతో రాష్ట్రంలో 151 స్థానాలతో ముఖ్యమంత్రి అయిన జగన్ మోహన్‌రెడ్డి గారిని పట్టుకుని వేలం వేస్తానంటావా..? ఆ మాట అనడాని కి నీకు సిగ్గుగా అనిపించలేదా..? నీ మాట్లాడే తీరును, భాషను, సహనం కోల్పోయి ఏ విధంగా ప్రవర్తిస్తున్నావనేది ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారు.

విశాఖ రాజధానిగా, ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధే మా ధ్యేయం

ఎస్.కోటలో నా గురించి మాట్లాడుతూ.. ఏం బొత్సా అని పిలిచావ్..? సరే, నాకంటే వయస్సులో పెద్దోడివనుకుంటా.. నువ్వు అలా నన్ను సంభోదించినా నేనేం అనుకోను. ఎస్.కోటను విశాఖపట్టణంలో కలపకుండా విజయనగరంలోనే ఎందుకు ఉంచావన్నావు. నీమాటకే వస్తే.. ఎస్.కోటను విశాఖలో కలపడం వలన ఏంటి లాభం..? సమాధానం చెప్పు..? మా ఉద్దేశంలో విశాఖ ఎగ్జిక్యూటివ్ రాజధానిగా చేసుకుని ఉత్తరాంధ్ర ప్రాంత 34 ప్రాంతాల్ని సమగ్ర అభివృద్ధిలోకి తేవడం మా అభిమతం. ఇక్కడి ప్రాంత ప్రజల మనోభావాల్ని దెబ్బ తీసే హక్కు నీకెవరిచ్చారు...? మేం వారి అభిప్రాయాల్ని గౌరవిస్తాం కనుక ఉత్తరాంధ్రలో ఆయా ప్రాంతాల అభివృద్ధి ఎలా చేయాలనేది మాకు తెలుసు.

విశాఖను రాజధానిగా నువ్వెందుకు సమర్థించవు..?

– విశాఖపట్టణాన్ని ఎగ్జిక్యూటివ్ రాజధానిగా చేస్తాం.. దీన్ని దేశంలోనే అతిపెద్ద నగరంగా తీర్చిదిద్దుతామని జగన్‌మోహన్ రెడ్డి గారు కంకణం కట్టుకుని పనిచేస్తున్నారు. నువ్వేమో.. ఇక్కడ రాజధాని ఉండటానికే వీల్లేదంటూ.. ఆ స్థాయి పట్టణంగా విశాఖ పెరగకూడదని నువ్వు అడ్డుపడుతున్నావు. విశాఖ రాజధానిగా నువ్వు సమర్థించనప్పుడు ఎస్.కోట గురించి ఎందుకు మాట్లాడుతున్నావు..? ఒకవేళ, నువ్వు విశాఖపట్టణాన్ని రాజధానిగా సమర్థిస్తే.. ఒక్క విశాఖ ఏంటి..? అనకాపల్లి, పార్వతిపురం, విజయనగరం, ఎస్.కోట, శ్రీకాకుళం తో పాటు ఉత్తరాంధ్ర ప్రాంతమంతా అభివృద్ధి చెందుతోంది కదా..?

ఉత్తరాంధ్ర అభివృద్ధిపై నంగనాచి కబుర్లొద్దుః

గతంలో విశాఖ జిల్లాలోనే ఉన్న అనకాపల్లిని జిల్లా చేశామంటే.. అదొక వెనుకబడిన ప్రాంతంగా ఉండాలని చేశామా..? పరిపాలనా సౌలభ్యం కోసమే ఆ ప్రాంత ప్రజలకూ అభివృద్ధి ఫలాలు శరవేగంగా దక్కాలని కాదా..? మరి, ఇవ్వన్నీ ఏం తెలియకుండా నీ లెక్కలేంటి..? నీ నోటికి ఏదొస్తే అది మాట్లాడి ప్రజల్ని రెచ్చగొట్టాలనుకుంటున్నావా..? విశాఖ ఎగ్జిక్యూటివ్ రాజధాని అయితే ఉత్తరాంధ్ర ప్రాంత జిల్లాలన్నీ అభివృద్ధిలోకి రావడంతో పాటు విశాఖ ప్రపంచస్థాయి నగరం అవుతోందనేది అందరికీ తెలుసు. అలాంటిది, నువ్వేమో ఒక్క పక్కన కోర్టులకెళ్లి మరీ జగన్‌మోహన్ రెడ్డి గారి ఆలోచనకు మోకాలడ్డుతూ.. ఎన్నికలనగానే, ఇక్కడకొచ్చి ఉత్తరాంధ్ర అభివృద్ధిపై నంగనాచి కబుర్లు చెబుతావా..? ఉత్తరాంధ్ర ప్రజలు నువ్వు చెప్పే మాటల్ని నమ్మేంత అమాయకులేమీ కాదని తెలుసుకో.. అంతగా నోరుపారేసుకోవడం మంచిది కాదు. ప్రజలు నీ మాటలు విని అసహ్యించుకుంటున్నారు.

# ఉత్తరాంధ్ర ద్రోహి జగన్-

(మొదటి పేజీ తరువాయి)

పోటీ చేస్తున్నాను అంటున్నాడు. జగన్ తానొక్కడినే పోటీ చేస్తున్నాని చెబుతున్నాడని అతనితో పాటు అతని అహంకారం, అవినీతి సొమ్ముతో రాజకీయం చేస్తున్నాడని చెప్పారు. 2014లో తండ్రి, 2019లో బాబారు హత్య, ఇప్పుడు గులకరాయి డ్రామాలు ఆడుతున్నాడని ఎద్దేవా చేశారు. పేదలకు ఒక సెంటు భూమి ఇచ్చి విశాఖలో విలాస వంతమైన పేలాస్‌ను కొట్టేశాడన్నారు. చేతనైతే రాష్ట్రంలో సంపద సృష్టించాలన్నారు. పులివెందులలో ఏం ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే బద్దుకొండ అప్పలనాయుడు కొండలను మింగేసిన అనకొండ అని అన్నారు. బంగార్రాజు రాజకీయ భవిష్యత్ టిడిపి చూసుకుంటుందన్నారు. ఇక్కడ గాజు గ్లాసుపై నొక్కితే జగన్ గుండెల్లో గుచ్చుకోవాలన్నారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పోరాటం తప్పదన్నారు. జగన్‌కు ఒక వింత వ్యాధి ఉందని ఎవరు నవ్వినా జీర్ణించుకోలేడని ఎద్దేవా చేశారు. యువత భవిష్యత్తు కోసమే పొత్తులని, ఉత్తరాంధ్రలో వలసలు ఆగాలంటే కూటమి విజయం సాధించాలని కోరారు. నెల్లిమర్ల జ్యూట్‌మిల్లుపై దృష్టి పెడతామని, ప్రతి చేతికీ పని ఉండేలా ప్రణాళికలు రచిస్తామని స్పష్టం చేశారు. దేవాలయాలపై దాడులు జరిగినా ఈ ప్రభుత్వం ఒక్క కేసు కూడా పెట్టలేదన్నారు. కూటమి అధికారంలోకి వస్తే బలమైన లా అండ్ ఆర్డర్‌ను తీసుకొస్తామని చెప్పారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లకుండా పనిచేస్తామన్నారు. కంఠంలో ప్రాణం ఉన్నంత వరకూ యువత భవిష్యత్తు కోసం పోరాటం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్‌పి అభ్యర్థి అప్పలనాయుడు, మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు,నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి లోకం మాధవి, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు,టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు, మాజీ మంత్రి పడాల అరుణ తదితరులు పాల్గొన్నారు

# జగన్ వెంట జన సముద్రం

(మొదటి పేజీ తరువాయి)

గుర్తుకురాదు. సంక్షేమ పథకాలను డోర్ డెలివరీ చేసిన చరిత్ర వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిది. బాబు లాంటి మోసగాడు కావాలా? జగన్ లాంటి నిజాయితీపరుడు కావాలా?. చంద్రబాబు మోసాలు, అబద్దాలు, వెన్నుపోట్లతో నేను పోటీ పడలేను. 87 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని చంద్రబాబు ఇచ్చిన హామీ ఏమైంది?" అని సీఎం జగన్ ప్రశ్నించారు."పేద ప్రజల గుండె చప్పుళ్లే ఈ సిద్ధం సభలు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులతో ప్రభుత్వ బడులు సిద్ధం. వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులతో ప్రభుత్వాసుపత్రులు సిద్ధం. ఇంటింటికి పౌరసేవలం దిస్తున్న వాలంటీర్ల వ్యవస్థ సిద్ధం. 600లకు పైగా సేవలందిస్తున్న గ్రామ, వార్డు సచివాలయాలు సిద్ధం. మంచి జరిగి ఉంటే మీ బిడ్డకు మీరే సైనికులుగా నిలబడండి. మేనిఫెస్టోలో 99 శాతం హామీలు నెరవేర్చాం. అక్కా చెల్లెమ్మలకు ఆర్థికంగా, రాజకీయంగా తోడుగా ఉన్నాం. కరోనా కష్టకాలంలోనూ ప్రతి ఇంటికి సంక్షేమం అందించాం?. చంద్రబాబు పేరు చెప్తే ఒక్క మంచిపనైనా గుర్తుకొస్తుందా?" అంటూ సీఎం ధ్వజమెత్తారు.సాధ్యం కాని హామీలను మీ బిడ్డ ఎప్పుడూ ఇవ్వడు. మీ జగన్ మార్క్. ప్రతి పేదింట్లో కనిపిస్తోంది. మీ జగన్ మార్క్.. అక్కా చెల్లెమ్మల చిరునవ్వులో కనిపిస్తుంది. మీ జగన్ మార్క్. ప్రతి గ్రామంలోనూ కనిపిస్తోంది. మాట మీద నిలబడే మీ జగన్ కావాలా?. మోసం, దగా చేసే చంద్రబాబు కావాలా? ఆలోచన చేయండి. 2014లో ఇదే కూటమి చేసిన మోసాలు గుర్తున్నాయా?. రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా?. పొదుపు సంఘాల రుణాలు రద్దు చేస్తానన్నాడు.. చేశాడా?. ఆడబిడ్డ పుడితే రూ.25వేలు డిపాజిట్ చేస్తానన్నాడు..చేశాడా?. ఇంటికో ఉద్యోగం అన్నాడు.. ఇచ్చాడా?. ఉద్యోగం ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి అన్నాడు.. ఇచ్చాడా?. అర్హులకు మూడు సెంట్ల ఇస్తానన్నాడు.. . సింగ్‌పూర్‌ని మించి అభివృద్ధి చేస్తానన్నాడు.. చేశాడా?. ప్రతి నగరంలో హైటెక్ సిటీ నిర్మిస్తానన్నాడు.. నిర్మించాడా?, మళ్లీ ఇదే కూటమి కొత్త కొత్త మోసాలతో వస్తుంది. ఇంటింటికి కేజీ బంగారం, బెంజ్‌కారు ఇస్తారంట నమ్ముతారా?. . ఈ మోసగాళ్ల నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు మీరంతా సిద్ధమా?. ఇప్పుడు సూపర్ సిక్స్ అంటూ చంద్రబాబు వస్తున్నాడు" అని సీఎం జగన్ మండిపడ్డారు.

# అట్టహాసంగా ఎంవీవీ నామినేషన్

విశాఖపట్నం, ఏప్రిల్ 24: విశాఖ తూర్పు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ బుధవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ కార్యాలయం నుంచి వివిధ ప్రాంతాల మీదుగా వెళ్లి కలెక్టర్ కార్యాలయంలో నామపత్రాలు దాఖలు చేశారు. ఆరిలోవ ఆఖరి బస్ స్టాప్ విశాలాక్షినగర్ అప్పుగర్ రోడ్డు, మహాత్మా, నుంచి ప్రారంభమై హనుమంతవాక, గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ రోడ్డు, ఎంవీపీ డబల్ రోడ్, ఉషోదయ జంక్షన్, విశాఖ కంటి ఆసుపత్రి, పెదవాల్తేరు కరక చెట్టు పోలమాంబ ఆలయం మీదుగా సిరిపురం జంక్షన్ కూడలి, సెవెన్ హిల్స్ ఆసుపత్రి, జగదాంబ జంక్షన్, కలెక్టరేట్ ప్రాంతాల మీదుగా పార్టీ కార్యకర్తలు, నేతలు, ఎంవీవీ అభిమానులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్లు, బైక్లతో యువత హోరెత్తించారు. తూర్పు నియోజకవర్గ జనం ఎంవీవీ నామినేషన్కు హాజరై తమ మద్దతు తెలియజేశారు. ఎటు చూసినా జన ప్రవాహమే కనిపించింది. కార్యక్రమంలో ... రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షులు కోలా గురువులు, వీఎంఆర్డీఏ చైర్పర్సన్ సనపల చంద్రమౌళితో పాటు కార్పొరేటర్లు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## దాసన్న సౌమ్యుడు ఆదరించండి:సీఎం జగన్మోహన్ రెడ్డి

నరసన్నపేట ఏప్రిల్ 24 (మేజర్ న్యూస్): నరసన్నపేట నియోజకవర్గం నుండి వైయస్సార్సీపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ధర్మాన కృష్ణ దాస్ ( దాసన్న ) సౌమ్యుడు, మంచి వ్యక్తి, మనసున్న నాయకుడు దాసన్నకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆదరించండి. పార్టీ ఆవిర్భవము నుండి జగనన్న వెంట నడిచిన మొదటి వ్యక్తి, నాన్న చనిపోయిన వెంటనే నా చెయ్యి పట్టుకున్న దాసన్నకు నరసన్నపేట శాసనసభ అభ్యర్థిగా ఎన్నుకోండి. అని అంటూ టెక్కలి లో జరిగిన సిద్ధం సభలో దాసన్నను పరిచయం చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు.




ల

సూర్య



## ఘనంగా విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో కోడ్ కార్నివాల్ ఫెస్ట్ 2024.



ామద్రిపాలెం, మేజర్ న్యూస్: విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళశాలతో రెండో రోజులు ఫెస్ట్. 22 మరియు 23 తేదీలలో కోడ్ కార్నివాల్ ఫెస్ట్ 2024" కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రెండు రోజులు ఫెస్ట్ ను కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.ప్రదీప్ వర్మ జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టెక్నికల్ ఈవెంట్స్, నాన్ టెక్నికల్ ఈవెంట్స్, క్రీడల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థాలకు బహుమతులను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులంతా ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని, లక్ష్యానికి అనుగుణంగా చదవాలని, అదేవిధంగా కమ్యునికేషన్ స్కిల్సను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ ఫెస్ట్ సందర్భంగా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ ఫెస్ట్ లో కంప్యూటర్ సైన్స్ అధిపతి కోనే తేజశ్వని పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, ఉపాధ్యాయులు,%జ%విద్యార్థిని, విద్యార్థులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## భార్యపై దాడి చేసిన భర్త అరెస్టు



జి.మాడుగుల ఏప్రిల్ 24మేజర్ న్యూస్:ఇంటిలో జరిగిం చిన్న గొడవకు విచక్షణ కోల్పోయి భార్య పై కత్తితో దాడించేసిన భర్తను జి.మాడుగుల పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు.స్తానిక ఎస్సై శ్రీనివాస రావు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 24 న లువ్వా సింగి పంచాయతీ వలస మామిడి గ్రామంలో తన భార్య అయిన సార్ సరస్వతిని భర్త కొండ బాబు కత్తితో విచక్షణ రహితంగా దాడి చేశాడని, బాధితురాలి తల్లి దండ్రుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బుధవారం కొండ బాబును అరెస్ట్ చేశామని ఆయన తెలిపారు.

## చోడవరంలో అట్టహాసంగా ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ నామినేషన్



చోడవరం ,ఏప్రిల్ 24 ,మేజర్ న్యూస్- చోడవరం అసెంబ్లీ నియోజకవర్గం వైసిపి అభ్యర్థిగా స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. అనకాపల్లి పార్లమెంటు వైసిపి అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు తో కలసి కరణం ధర్మ శ్రీ ర్యాలీగా బయలుదేరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు ,అభిమానులతో కలసి ప్రధాన రహదారి మీదుగా కొత్తూరు జంక్షన్ వరకు ర్యాలీగా వచ్చి తహసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీవో చిన్నికృష్ణకు అందజేశారు. అంతకు ముందు పార్టీ శ్రేణులను ఉద్దేశించి ధర్మ శ్రీ మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజలకు అందించిన సంక్షేమం, అభివృద్ధిని చూసి వైసిపిని గెలిపించాలని కోరారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా పేద ప్రజలకు సంక్షేమం అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని, ప్రజలు మరొకసారి ఆశీర్వదించాలని, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శరగడం చిన్న అప్పలనాయుడు, ఎమ్మెల్యే సోదరుడు పి. జయదేవ్, దొండ రాంబాబు, వైసిపి కార్యదర్శి, స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్య రావు, వైసీపీ సీనియర్ నాయకులు శరగడం సిమ్మి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి వెంకటరావు( డివిఆర్), శరగడం నాగేశ్వరరావు, చోడవరం, రావికమతం, బుచ్చయ్యపేట, రోలుగుంట మండలాలకు చెందిన వైయస్సార్ పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.

## సీఎం రమేష్ కు మద్దతుగా చోడవరం నుండి భారీగా తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు



చోడవరం ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ - అనకాపల్లి పార్లమెంటుకు బిజెపి, టిడిపి, జనసేన కూటమి బలపరిచిన అభ్యర్థి సీఎం రమేష్ కు మద్దతుగా చోడవరం మండలం నుండి టిడిపి జనసేన బిజెపి శ్రేణులు బుధవారం భారీగా తరలి వెళ్లారు. గజపతినగరం గ్రామం నుండి మాజీ జెడ్పిటిసి సభ్యులు కనిశెట్టి మత్స్యరాజు, షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు శరగడం రాము నాయుడు, మాజీ సర్పంచ్ కనిశెట్టి రామునాయుడు, పాల సంఘం అధ్యక్షులు పెంటకోట సూరిబాబు టిడిపి యూత్ లీడర్ కనిశెట్టి నాగరాజు, ఆళ్ల రామకృష్ణ స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.

## అవంతి, నామినేషన్ కార్యక్రమం



ఆనందపురం ఏప్రిల్ 24 మేజన్ న్యూస్:కొలహలంగా అవంతి, నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరినన కణమాం ప్రజలు, ఆనందపురం మండలం కణమాం గ్రామపంచాయతీ, ప్రజలు మొత్తం శెట్టి శ్రీనివాసరావు లామినేషన్ కార్యక్రమానికి వందలాదిగా తరుణ వెళ్లి మొత్తం శెట్టి శ్రీనివాసరావు కి సంఘీభావం తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పినిశెట్టి సింహాచలం నాయుడు బంక తాతారావు ఎర్ర అప్పలనాయుడు , సియాద్రి పరదేశి లక్ష్మణరావు , సినగం శ్రీను దుమ్మెద అప్పలసూరి, తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీలో గతంలో కంటే అత్యధిక మెజారిటీ సాధిస్తా

### ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్



నర్సీపట్నం, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ : నర్సీపట్నం మున్సిపాలిటీలో 2019 ఎన్నికల కంటే మరింత ఎక్కువ మెజారిటీ సాధిస్తానని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. స్థానిక 24వ వార్డులో వార్డు వైసిపి ఇన్చార్జ్, పట్టణ వైసిపి అధ్యక్షుడు యాకా శివ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ఆయన బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మంగళహారతులతో మహిళలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారం చక్కగా సాగుతుందని, ప్రతి ఒక్క నాయకుడు సహకారం అందిస్తున్నారన్నారు. మంగళవారం తన నామినేషన్ కార్యక్రమం ఊహించిన దానికంటే మరింత ఎక్కువగా జయప్రదం చేసిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. 2019లో కేవలం జగనన్న మీద నమ్మకంతో ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని, ముఖ్యమంత్రి అయ్యాక జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పార్టీలు, వర్గాలు చూడకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. అందుకే ప్రతి వార్డులోనూ ప్రజలు మాకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కేవలం మునిసిపాలిటీలోనే గత ఎన్నికల కంటే అత్యధిక మెజారిటీ సాధిస్తామని, మరలా నియోజకవర్గంలో రెండోసారి వైఎస్ఆర్సిపి జెండా ఎగరేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చింతకాయల సన్యాసి పాత్రుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, నూకాంబిక బోర్డు చైర్మన్ ధనిమిరెడ్డి నాగు, యూత్ అధ్యక్షుడు దనిమిరెడ్డి ప్రసాద్, యాకా రాజబాబు, కార్పొరేషన్ డైరెక్టర్ చోటి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, మాజీ వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, ఇటీవల పార్టీలో చేరిన మాకిరెడ్డి అప్పారావు కార్పొరేషన్ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## గాడివైతే మాడుగులకు చర్చకు రా!



### అభివృద్ధి అంటే ఎంటో నీకు చూపిస్తా!
### అభివృద్ధి లేకుంటే విత్ డ్రా చేసుకుని వెళ్ళిపోతా?
### నేను సిద్ధం... నువ్వు సిద్ధమా?- ఎంపి అభ్యర్థి బూడి

అనకాపల్లి, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్: మాడుగుల నియోజకవర్గం అభివృద్ధిపై కూటమి ఎంపి అభ్యర్థి సీఎం రమేష్ చేసిన వ్యాఖ్యలు, విసిరిన సవాల్ పై డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు మీడియా వేదికగా బుధవారం అనకాపల్లిలో మాట్లాడారు. అధికార పార్టీ ఎంపి అభ్యర్థికు కళ్ళు కనబడితే, గుడ్డివాడు కాకుంటే, మగాడైతే మాడుగుల అభివృద్ధి పై చర్చకు రా... నేను సిద్ధం... నువ్వు సిద్ధమా... అంటూ తిరిగి సవాల్ విసిరారు. దేశం మొత్తానికి ఆదర్శంగా మాడుగుల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, 178 కోట్ల రూపాయలతో జల జీవన్ మిషన్లో భాగంగా ఇంటింటికీ కుళాయిలు నిర్మించానని, సుమారు వంద రోడ్లు వరకు వేయించానని, డ్రెయిన్లు, సంచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్ నెస్ సెంటర్లు ఇవి కాదా గ్రామాల్లో అభివృద్ధి అంటే అని నిలదీశారు. మీలా అభివృద్ధి అంటే బ్యాంక్ బ్యాలెన్స్ లు పెంచుకోవడం, బ్యాంక్ లని లూటీ చేయడం కాదని ఎద్దేవా చేశారు. ఏనాడైనా మాడుగుల రోడ్లపై నువ్వు తిరిగావా అని, తిరిగి ఉండవు కాబట్టి డబ్బు ఖర్చు పెట్టీ చేయించిన సర్వేలు ఆధారంగా మాట్లాడడం సబువుకాదని అన్నారు. చార్టెడ్ విమానాల్లో తిరిగే నీకు మాలాంటి నిరుపేద కుటుంబాల సమస్యలు ఏమి తెలుసునని, అనకాపల్లి పార్లమెంటు పరిధిలోని ప్రజల కష్టాలు, అవసరాలు నీకు తెలియవని మండిపడ్డారు. నువ్వు, నీతో పాటు అక్కడ ఉన్న టీడీపి నాయకులు కలిపి చర్చకు వచ్చినా నేను ఒక్కడినే వస్తా... మీడియా వేదికగా నేను చేసిన అభివృద్ధిని చూపిస్తా అని ఓపెన్ చాలెంజ్ విసిరారు.

## మలేరియా నివారణ పై ప్రజలను చైతన్యం చేయండి

### ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్



లపాడేరు: ఏప్రిల్ 24: మేజర్ న్యూస్:మలేరియా నివారణ పై ప్రజలను చైతన్యవంతం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ స్పష్టం చేశారు. ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా మలేరియా విభాగం రూపొందించిన ఫ్లెక్సీని ఆయన కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పీహెచ్సీకి ఫ్లెక్సీలు పంపించాలని సూచించారు. మొదట విడత దోమల మందు పిచికారి ప్రోగ్రెస్ పై ఆరో తీశారు. నిర్దేశించిన గడువు లోగా పిచికారి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.లఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమ్మల బాషా, జిల్లా మలేరియా అధికారి పిఎస్ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సమక్షంలో బిజెపి నాయకురాలు వైసిపి గూటికి



పాడేరు: ఏప్రిల్ 24,మేజర్ న్యూస్: శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల లో ఎన్నికల ప్రచారంలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో పాడేరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస. విశ్వేశ్వర రాజు బీజేపీ నాయకురాలు, మాజీ జీ.సీ.సీ డిఎం కురుసా .పార్వతమ్మ ను పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యమంత్రితో మాట్లాడుతూ... వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే విధానం నచ్చి వైసిపి పార్టీకి చేరుతున్నానాని అన్నారు. కాగా బీజేపీ పార్టీలో తనకు సరైన ప్రాధాన్యత ఇవ్వక పోవడంతోనే పార్వతమ్మ వైసీపీకి వెళ్లినట్లు సమాచారం జరుగుతుంది. ఏది ఏమైనా ఆమె పార్టీ నుండి బయటకి వెళ్లిపోవడం బిజెపికి ఘటి సాక్ తగిలిందనే చెప్పవచ్చు.

## జాతీయ నోటి ఆరోగ్య కార్యక్రమం



తగరపువలస, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ : ప్రజా దంత వైద్య విభాగం ఆధ్వర్యంలో స్థానిక అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రి లో జాతీయ నోటి ఆరోగ్య కార్యక్రమం లో ప్రస్తుత మరియు భవిష్యత్ కార్యక్రమాలు గురించి పుదుచ్చేరి రాష్ట్ర నోడల్ అధికారిని డా.కవిప్రియ అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ జాతీయ నోటి ఆరోగ్య కార్యక్రమం లో దంత వైద్యుల యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఈ కార్యమంలో లో బీడీఎస్ ఫైనల్ సంవత్సర విద్యార్థులు మరియు హౌస్ సర్జన్స్ ని ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎల్. వంశీ కృష్ణా రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు దంత వైద్య విద్యార్థులకు స్ఫూర్తిని ఇస్తాయి అని, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తు లో మరిన్ని నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. కళాశాల డీన్ పి.వి.సుధాకర్ మరియు సిబ్బంది కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు.

## అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజక వర్గానికి 13 నామినేషన్లు



పాడేరు :ఏప్రిల్ 24,మేజర్ న్యూస్:అరుకు వ్యాలీ అసంబ్లీ నియోజక వర్గానికి 13 నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి, ఐటిడి ఏ పి. ఓ, వి . అభిషేక్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. భారతీయ జనతా పార్టీ డమ్మీ అభ్యర్దిగా పాంగి శ్రీ లక్ష్మి నామపత్రం సమర్పించారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్దిగా శెట్టి గంగాధర స్వామి నామినేషన్ వేసారు. జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్ది బురిడి ఉపేంద్ర రెండవ సారి నామినేషన్ దాఖలు చేసారు. బిసీవై పార్టీ అభ్యర్ది దురియా సాయిబాబా నామినేషన్ వేశారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్దిగా కిల్లో అనిల్ కుమార్ నామ పత్రం సమర్పించారు. ఆంధ్ర రాష్ట్ర సమితి అభ్యర్ది పాంగి నీలమ్మ నామపత్రం వేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా అడకట్ల వైకుంఠ రావు, మొస్య సుజాత, సమర్ది భవాని, నారాజు గోవిందరావు, సమర్ది గులాబీ, సమర్ది రఘునాథ్ నామినేషన్ దాఖలు చేసారు. పాచిపెంట శాంతకుమారి నామినేషన్లు దాఖలు చేసారు.

## "జుర్రిపాడు" లో దోమల నివారణ పిచికారి చర్యలు

డుంబ్రిగుడ ఏప్రిల్ 24 మేజర్ న్యూస్:-డుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అరమ సబ్ సెంటర్ పరిధిలో గల జుర్రిపాడు గ్రామంలోని దోమల నివారణ చర్యల్లో భాగంగా బుధవారం ఆ సబ్ సెంటర్ హెల్త్ అసిస్టెంట్ కమ్మిడి హరికృష్ణ ఆధ్వర్యంలో ఏ సి ఎం 5 శాతం దోమల నివారణ మొదటి విడత పిచికారి (స్ప్రేయింగ్) పనులకు వైద్య సిబ్బంది శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని 65 గిరిజనుల నివాస గృహాలకు దోమల నివారణ పిచికారి పనులను చేపట్టారు. స్ప్రింగ్ పనులు నిర్వహణ అనంతరం దోమలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహా సూచనలను గ్రామ గిరిజనులకు వైద్య సిబ్బంది వివరించారు. దోమ కాటు వల్ల మలేరియా వ్యాధి సోకే అవకాశమున్న నేపథ్యంలో నివాస గృహాల చుట్టుప్రక్కలను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని సూచించారు. ఇక్కడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల 8 సబ్ సెంటర్లలోని 52 గ్రామాల్లో దోమల నివారణ పిచికారి కార్యక్రమాలను చేపట్టాల్సి ఉందని ఇక్కడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎం పి హెచ్ ఈ ఓ సౌరి తెలిపారు. అలాగే దోమల నివారణ పిచికారీలను గిరిజనులు వినియోగించుకోవాలన్నారు. మొదటి విడతగా ప్రారంభించిన పిచికారి పనులను చేపట్టాల్సిన 52 గ్రామాల్లో దశలవారీగా పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామారావు, ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు పే స్లిప్స్ ఇవ్వాలి సిఐటియు డిమాండ్

అచ్యుతాపురం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్..మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఏరోజు ఎంత వేతనం పడుతుందో తెలుసుకునే విధంగా పే స్లిప్పులు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము డిమాండ్. మండుటెండలో పని చేస్తున్న ఉపాధి కూలీలకు కేంద్ర ప్రభుత్వం రోజుకు 300 రూపాయలు కూలి ఇస్తున్నామని చెప్పినా కూలీలకు అమలు కావడం లేదు కూలి తక్కువ పని ఎక్కువ గా ఉంది అందువలన ఎవరు ఎంత కూలి పడుతుందో తెలుసుకునే విధంగా గతంలో పేస్లిప్ప ఇచ్చేవారు ఇప్పుడు ఇవ్వడం లేదు ఎండవేడికి ప్రభుత్వం ఉపాధి కూలీలకు టెంట్లు ఏర్పాటు చేసి మజ్జిగ, మంచినీరు సౌకర్యం కల్పించాలని 30 శాతం వేసవి అలవెన్సు ఇచ్చి ఆదుకోవాలని, ప్రతి 15 రోజులకి ఒకసారి పని చేసిన కూలి డబ్బులు ఇవ్వాలని సంవత్సరానికి ప్రతి కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించి రోజు వేతనం 600 ఇవ్వాలని కోరారు ,ఈ కార్యక్రమంలో కొండకర్ల ఉపాధి హామీ కార్మికులు అప్పల నరసింహ అప్పారావు సీతా లక్ష్మి కొండమ్మ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ పార్టీలో ఒకరు చేరిక

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు

అచ్యుతాపురం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్..దోసురు పంచాయతీ గండివానిపాలెం గ్రామంకు చెందిన సబ్బవరపు ముసలినాయుడు వైస్సార్ పార్టీ లో చేరారు కొన్ని రోజులు క్రితం కొన్ని అనివార్య కారణంలు వలన తను వైస్సార్ పార్టీ వీడి జనసేన పార్టీ లో జాయిన్ అయ్యానని కానీ తన మనసాక్షి కీ వ్యతిరేకంగా ఆ పార్టీలో పని చేయలేక తన తప్పు తాను గ్రహించి జడ్పీటీసి నర్మాల కుమార్ గారి సూచనలు, సలహాలు మేరకు తిరిగి ఎమ్మెల్యే కన్నబాబు సమక్షంలో వైస్సార్ పార్టీ లో చేరడం జరిగింది అని తెలిపారు, జగన్ సీఎం, కన్నబాబు గారిని ఎమ్మెల్యే గా చూడడమే తన కోరిక అని పార్టీ గెలుపు కోసం పూర్తిస్థాయిలో కష్టపడుతాను అని తెలిపారు, ఈ కార్యక్రమం లో జడ్పీటీసీలు లాలం రాంబాబు, నార్మల కుమార్, ఎంపీపీ సంధ్య - బుజ్జి,మండల పార్టీ ఆధ్యకులు శంకరరావు, చుక్క ప్రసాద్ తదితరులు పాల్గున్నారు

## ఘనంగా శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయ ప్రారంభం

అచ్యుతాపురం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్..శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ ఆలయ పునర్నిర్మాణ పూజా కార్యక్రమం ఉప్పవరంలో గత రెండు రోజుల నుండి హోమగుండ యాగాలతో ప్రారంభించబడినది ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే తనయుడు సుకుమారు వర్మ (తేజ ) ఎంపీపీ కోనా బుజ్జి ,మల్లవరం సర్పంచ్, జిల్లా వైయస్సార్ అధికార ప్రతినిధి పిన్నమరాజు వాసు గారు ఉప్ప వరం సర్పంచ్ చిన్ని శ్రీనివాసరావు పాల్గొన్నారు ,ఇంకా ఈ పూజా కార్యక్రమంలో ఎంపీటీసీ రావి రామలక్ష్మి శోభన్ బాబు ,భీముని వెంకటేశ్వరరావు ,చందకు శివ, కృష్ణంరాజు ,రామ రామం రాజు, చిన్ని సత్య రావు ,మండల శ్రీను పందల శ్రీను ,తల్లి పల్లి శ్రీను ,చిన్ని ధనుంజయరావు ,ఎస్ కే దరియా ,చిన్ని రమణ ,చిన్ని రామనాయుడు ,జి సన్యాసిరావు కాయల నాగేశ్వరరావు, జి భాస్కరరావు ,ఆలయ కమిటీ సభ్యులు ,పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు, ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన ,కోలాటాలు, భజనలు, తప్పెడగుళ్ళు సందడిగా పలు సాంస్కృతి కార్యక్రమాలు జరపబడుతున్నాయి.

### శ్రీ చోడమాంబిక అమ్మవారి పండుగ సందర్భంగా భక్తులకు మజ్జిగ, పులిహోర పంపిణీ చేసిన గెంజి బ్రదర్స్

అచ్యుతాపురం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్.. మండలంలో చోడపల్లి గ్రామంలో వెలసిన యున్న శ్రీ చోడమాంబిక అమ్మవారి పండుగ ఘనంగా నిర్వహించారు.వేకువ జామునుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు.ఎండలు ఎక్కువగా కాస్తున్నా నందు వలన భక్తులు ఎండ వేడికి ఇబ్బందులు పడకుండా చోడపల్లి గ్రామానికి చెందిన గెంజి వెంకట సత్యనారాయణ బ్రదర్స్ రామకృష్ణ, త్రినాథ్ ఆర్థిక సహాయంతో భక్తులుకు ఉదయం నుంచి మజ్జిగ, పులిహోర పంపిణీ చేశారు.

### పదివ తరగతిలో 550 మార్కులు సాధించిన

## విద్యార్థులకు అభినందనలు

అచ్చుతాపురం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్.. మండలంలో అవరాజాం గ్రామంలో పదివ తరగతిలో ఉత్తీర్ణ సాదించి 550 మార్కులు సాధించిన విద్యార్థులకు గ్రామ అధ్యక్షులు తేటకాల శ్రీను వాసరావు మరియు పెద్దలు యువకులు మహిళలు మెమోరిల్ అందజేశారు.

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రుత్తల శ్రీరామ్ మూర్తి నామినేషన్



నర్సీపట్నం అర్బన్ ఏప్రిల్ 24 మేజర్ న్యూస్: నర్సీపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రుత్తల శ్రీరామ్ మూర్తి నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీసాల సుబ్బన్న సిపిఐ. సిపిఎం రామునాయుడు అడిగర్ల రాజు. గౌరీ. త్రిమూర్తుల రెడ్డి కొండలరావు తదితర నాయకులతో కలిసి నర్సీపట్నం ఆర్డిఓ కార్యాలయంలో ఎన్నికల అధికారి హెచ్ వి జయరామ్ కు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో ప్రజలకు మంచి పరిపాలన కావాలంటే రాజ్యాంగం అనుసరించి పరిపాలన సాగాలి అంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన కోరారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను దోపిడీ చేస్తున్నాయని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నాయని సంస్థలన్నీ ప్రైవేటుపరం చేసి నిరుద్యోగ సమస్యను పెంచాయి అని కార్పొరేట్ సంస్థలకు తొత్తులుగా ప్రభుత్వాలు మారిపోయాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశానికి రక్షణ కలుగుతుందని ఆయన అన్నారు .అందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఓటు వేయాలని కోరారు.

## పాడేరు అసెంబ్లీ నియోజక వర్గానికి 10 నామినేషన్లు



పాడేరు: ఏప్రిల్ 24, మేజర్ న్యూస్:పాడేరు అసెంబ్లీ నియోజక వర్గానికి 10 నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ భావనా పశిష్ట్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సమాజవాది పార్టీ అభ్యర్థి మిసుముల రాంబాబు, బి ఎస్సీ పార్టీ అభ్యర్థి సుర్ల అప్పారావు, ఐపిబిపి పార్టీ అభ్యర్ది కింటుకూరి జోషప్, భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి కిల్లో రంగారావు, వై ఎస్సార్ సిపి డమ్మీ అభ్యర్థిగా కిముడు శివ రత్నం, స్వతంత్ర అభ్యర్థులు వల్లా మౌనిక, అడపా విష్ణు మూర్తి, కొక్కుల కన్న బాబు, చెర్రేకి గులాబి, చెర్రేకి అప్రియం బాబు నామపత్రాలను సమర్పించారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపునకు మద్దతు ఇవ్వాలి

: విద్యాసాగర్



**బొబ్బిలి, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మరిపి విద్యాసాగర్ ఆర్డీవో ఆఫీసులో నామినేషన్ పత్రం దాఖలు చేయడం జరిగింది. అలాగే పిసిసి అధ్యక్షురాలు శ్రీమతి షర్మిల రెడ్డి ఇచ్చిన బీఫారం కూడా సబ్మిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అభ్యర్థి మరిపి విద్యసాగర్ మాట్లా డుతూ ఏఐసీసీ, పీసీసీ, డిసిసి నాయకులు నామీద నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించినారు కనుక పార్టీకి మరింత సేవ చేసి పార్టీని గెలిపించడానికి ప్రయత్నా లు చేస్తానని అన్నారు. పిసిసి అధికార ప్రతినిధి మువ్వల శ్రీనివాసరావు మాట్లాడు తూ అభ్యర్థి విద్యాసాగర్ గెలుపునకు వెనుక ఉండి ఎన్నికలు జరిగే వరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మండల అధ్యక్షులుపత్రి రాజు, రాంబద్రపురం మండల అధ్యక్షులు రాంబరికి రామకృష్ణ, బాడంగి మండల అధ్యక్షులు రాజన్న అప్పలనాయుడు, తెర్ల మండలం అధ్యక్షులు పొందూరు రవీంద్ర, బొబ్బిలి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు ఎం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి సభలకు తరలిన జన సందోహం



**పూసపాటిరేగ, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** డెంకాడ మండలం సింగవరంలో నిర్వహించ తలపెట్టిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఉమ్మడి సభకు మండలంలోని తెదేపా, జనసేన, భాజాపాలకు చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు మండలం నుంచి పలు గ్రామాలకు చెందిన వారు భారీగా తరలి వెళ్లారు. కనిమేల పంచాయతీ కామవరం నుంచి తెదేపా నాయకుడు సూర్యనారాయణ మూర్తి రాజు ఆధ్వర్యంలో తెదేపాకు చెందిన కార్యకర్తలతో పాటు జన సైనికులు ఆటోలతో పాటు ద్విచక్ర వాహనాలపై భారీగా తరలి వెళ్లారు. కుమిలి పంచాయతీ నుంచి ఏఎంసీ మాజీ చైర్మన్ దల్లి ముత్యాల రెడ్డి సారథ్యంలో అధిక సంఖ్యలో ఆటోలతోపాటు ద్విచక్ర వాహనాలపై ఆశేష జనవాహిని తరలి వెళ్లారు. రిల్లివలస, పూసపాటిరేగ లో కూడా ఆటోలతో భారీగా ప్రజా గళం సభకు తరలి వెళ్లారు. వివిధ గ్రామాల నుంచి జాతీయ రహదారి మీద గుండా ద్విచక్ర వాహనాలు, ఆటోలతో భారీ కేరింతల మధ్య బాణాసంచాల సందడితో అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లారు.

## ఎంపికి 5, అసెంబ్లీకి 45 నామినేషన్లు దాఖలు



**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** విజయనగరం పార్లమెంటు స్థానానికి బుధవారం 5 నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం నలుగురు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి అందజేశారు. వీరిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కలిశెట్టి రామలక్ష్మి రెండు సెట్లను దాఖలు చేయగా, కాంగ్రెస్ పార్టీ తరపున బొబ్బిలి శ్రీను, నవ భారత నిర్మాణ సేవా పార్టీ అభ్యర్థిగా వంగపండు మహేశ్వరరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బెల్లాన చంద్రశేఖర్ ఒక్కో సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. జిల్లాలోని 7 అసెంబ్లీ స్థానాలకు బుధవారం ఒక్కరోజే 45 నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయి. మొత్తం 31 మంది అభ్యర్థులు వివిధ పార్టీల తరపున, స్వతంత్రులుగా కూడా తమ నామినేషన్ పత్రాలను ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు.

# కూటమిని వీడి వైసీపీకి పలు కుటుంబాలు వలసలు

- మవైస్సార్సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

: ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పురపాలకసంఘం గొల్లపల్లి 12వ వార్డుకు చెందిన 15 మంది యువకులు,వైసీపీ సీనియర్ నాయకులు సావు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి విచ్చేసి బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సమక్షంలో టీడీపీ,జనసేన,బీజేపీ కూటమిని వీడి వైఎస్ఆర్సీపీలో చేరారు.వారికి ఎమ్మెల్యే శంబంగి పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వ్యక్తులు మాట్లాడుతూ కూటమి అభ్యర్థులతో ప్రజలకు ఏమి మేలు జరగదని మేలు జరగాలంటే ఒక్క సీఎం జగన్మోహన్ రెడ్డి కి సాధ్యమని, వైసీపీ సంక్షేమ పాలన చూసి ఆకర్షితులమై పార్టీలో చేరామని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో యువకులంతా వైసీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.

# తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి బేబినాయన ప్రచారం



**బొబ్బిలి, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బొబ్బిలి మున్సిపాలిటీలో గల మల్లంపేటకు చెందిన 23,24,25వ వార్డులకి సంబం ధించి మల్లంపేటలో బుధవారం ఉమ్మడి తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవ శ్రీ బేబినాయన గడప గడపకి వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ప్రచారం చేస్తూ, ప్రజలతో మమేకం అయ్యి వారి మద్దతు కోరడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో బేబినాయన గారితో పాటుగా గౌరవ మాజీ శాసనసభ్యులు తెంటు లక్షుంనాయుడు, బొబ్బిలి నియోజ కవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ శ్రీ గిరడ అప్పలస్వామి, బొబ్బిలి నియోజకవర్గం బిజెపి కన్వీనర్ శ్రీ మరిశర్ల రామారావు నాయుడు, 3వార్డులకి సంబందించిన పెద్దలు కౌన్సిలర్ శ్రీమతి కళ్యంపూడి లక్ష్మి,కౌన్సిలర్ ప్రతినిధి కళ్యంపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణ పార్టీ అధ్యక్షుడు శరత్ కుమార్, రౌతు రామమూర్తి నాయుడు, కౌన్సిలర్ గెంబలి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. పోల జనార్ధన, మాజీ కౌన్సిలర్ పోల.గోపాలకృష్ణ, పోల.పెద్ద వెంకటరమణ, తెంటు.రమేష్, పోల.వసంత గారు,తెంటు.సీతారామ మూర్తి, కర్రి.మోహన్, బలగ.చిన్ని, పోల.ప్రవీణ్ వార్డులో గల ఇతర ముఖ్య కార్యకర్తలు పాల్గొంటూ, పట్టణ అధ్యక్షులు రాంబార్కి.శరత్ బాబు, రౌతు.రామమూర్తి, మాజీ ఏఎంసీ చైర్మన్ పువ్వల.శ్రీనివాసరావు, పట్టణ ఫ్లోర్ లీడర్ గెంబలి.శ్రీనివాసరావు, విజయనగరం పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు సుంకరి.సాయిరమేష్, బొబ్బిలి పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి బర్లి.శ్రీదేవి, విజయనగరం పార్లమంట మహిళా అధ్యక్షురాలు శ్రీమత వలగాడ. హైమావత, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సంచాన.గంగాధర్, మున్సిపాలిటీలో గల ప్రస్తుత మాజీ కౌన్సిలర్స్, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇన్చార్జిలు, పట్టణ మండల స్థాయిలో గల జనసేన వీర మహిళలు, తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యావన్మంది కూడా పాల్గొనడం జరిగింది.

# రైతులను ముంచిన చేపల రాజు ముగింపులో వరిపొలాల రైతులు ఆందోళన



**వంగర, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** ఒక వ్యక్తి తన స్వార్థం కోసం రైతుల పంట పొలాలను ముంపునకు గురిచేసి నష్ట పరిస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు.చేపలవ్యాపారి తన తన వ్యాపారమే చూసుకొంటున్నారే కానీ, రైతులు ఆయన వల్ల నష్టపోతున్నప్పటకీ పట్టించుకోవట్లేదని రైతులు ఆరోపి స్తున్నారు.దీంతో చేపలు పెంపకం, వ్యాపారి స్వార్థానికి బలైపోతున్నారు.ఈ చేపల చెరువులను తయా రు చేసిన నుండియు మగ్గూరు రెండు గ్రామాల రైతులు,సంగాం గ్రామానికి చెందిన మరికొంత మంది రైతుల భూములు సుమారుగా 65 ఎకరాల పంట పొలాలు వరి పంటతో తీవ్రంగా నష్టపోతు న్నామని ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం రబీ వరి పంట నీటి ముంపులో కళ్ళ ముందే పాడవ్వటం చూసి రైతులు చేసిందులేక లబో దిబో మంటున్నారు. ఈ చెరువులు తయారు చేయటం వల్లను బయటకు పోవలసిన నీరు పంటపొలాల్లో నిల్వ ఉండిపోతుందని,నీరు బయటకు పోక పొలాల్లో నిల్వ ఉండటం వల్ల రబీ వరిపంటకు నష్టం కలుగు తుండటం కని పిస్తుంది.దీంతో సాగు రైతులు చెమటోడ్చి పండించి తీరా చేతికి పంట వస్తుందన్న సమయంలో నీటి ముంపు వల్ల తీరని నష్టం కలుగు తుందని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చేని పొట్ట వరకూ నీరుండటం వల్ల వరి చేనికుల్లి పోతుందనీ ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీనంతటికీ కారణం గత 16 ఏళ్ల క్రితం విశాఖపట్నం నుంచి వచ్చి ఇక్కడ రైతుల వద్దనున్నటు వంటి పంటపొలాలను కొని చేపల చెరువులను ఏర్పాటు చేశారు. ఆ చెరువులు ఏర్పాటు చేసినపుడు చేపల వ్యాపారి రాజు మద్దువలస ఎడమ కాల్వ నుంచి వ్యర్థంగా పోవలసిన నీరు,తూఫాన్,వరదలు, వర్షాలు వల్ల బయటకు పోయేందుకు తంపర (బట్టి )కాల్వగతంలో ఉండేది.దీని వ్యర్థనీరంతా సంగాం తంపర లోకి వెళ్ళిపోయేదనీ,అక్కడ నుండి ఈ అదనపు నీరు అంతయు నాగావళి నదిలోకి పోయేదని రైతులు తెలిపారు.అయితే ఆ కాల్వను చేపల చెరువులో కలిపి వేసిన నుండియు రైతుల కు కష్టాలు మొదల య్యాయని రైతులు మండిపడుతున్నారు. ఈ కాల్వ ను చెరువులో కలిపివేసి, వేరే చోట నుండియు కొత్త కాల్వ ఇచ్చి నప్పటిక,వ్యర్థంగా పోవలసిన నీరు పోయెందుకు ఏర్పాటు చేసిన కాల్వ సక్రమంగా ఏర్పాటు చేయనందున,ఎక్కడ నీరు అక్కడే నిలిచి పోయి పంటపొలాల్లోకి వెళ్లి పంట లను పూర్తిగా పాడు చేస్తుందని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కనీసం కాల్వ లో పూడుకను తొలగించక పోవటం, పట్టించుకోకపోవటం, ఈ విషయం చేపల రాజుకు రైతులు స్వయంగా తెలిపినా పట్టించు కోవటం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.ఆయన స్వార్థం కోసం రైతులను నష్టాలు పాలజేస్తున్న చేపల చెరువుల యాజ మాన్యం పై సంబంధి త అధికారులు చర్యలు తీసుకొని, రైతులకు నష్టరిహారం ఇచ్చేటట్లు అధికారులు చర్యలు చేపట్టాలని ఆయక ట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు.లేనిచో ఆందోళన చేపడతా మని రైతులు హెచ్చరిస్తున్నారు.

## విజయనగరం

### ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న

## వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంభంగి

- సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వండి

: ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బొబ్బిలి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంభంగి వెంకట చిన అప్పలనాయుడు ప్రచారంలో దూసుకుపోతున్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడు తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో కుల మత రాజకీయాలకు అతీతంగా అమలు చేసిన సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వాలని బొబ్బిలి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ప్రజలను కోరారు. బుధవారం ఉదయం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 03వ వార్డులో ఆయన సార్వత్రిక ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రతి గడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తూ ఇంట్లో ప్రతి ఒక్కరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి తనను విజయనగరం జిల్లా పార్లమెంట్ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో పేదరికాన్నే కొలమానంగా తీసుకుని అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందన్నారు.రానున్న ఎన్నికలు పేదరిక నిర్మూలన,పెత్తందారీ వ్యవస్థల మధ్యన జరుగుతున్నాయని,ఎవరి పాలన మేలు చేస్తుందో ప్రజలు గుర్తించాలని అందుకు అనుగుణంగా ఓట్లు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, కౌన్సిలర్ బొత్స రమణమ్మ, జెసిఎస్ కన్వీనర్ విశ్వేశ్వర ఊ, ఎమ్మెల్యే కుమారుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన మాజీ మంత్రి పెద్దింటి



**బొబ్బిలి, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో బుధవారం మాజీ మంత్రి పెద్దింటి జగన్మోహనరావు, ఆయన కుమా రుడు రామస్వామి నాయుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ మేరకు శ్రీకాకుళంలో జరుగుతున్న మేమంతా సిద్ధం బస్సు యాత్రలో విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మరియు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) నేతృత్వంలో సీఎం జగన్ సమక్షంలో వైయస్ఆర్‌సీపీలో చేరారు. ఈయనతో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు ధర్మాన ప్రసాదరావు, శంభంగి వేణుగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురం

## ప్రపంచ మలేరియా దినోత్సవం

### డిఎంహెచ్ఓ జగన్నాథ రావు



**పార్వతిపురం రూరల్, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** మలే రియా నియంత్రణ మనందరి బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నా థరావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ "సమాన త్వ ప్రపంచం కోసం మలేరియా తో పోరాటాన్ని ఉధృతం చేయాలి" అనే ప్రపంచ మలేరియా దినోత్సవం నినాదాన్ని సాధించడానికి ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.జిల్లాలో గిరిజన ప్రాంతం ఎక్కువ మేర విస్తరించి ఉందని, మలేరియా నిర్మూలనకు, కృషి చేయాలని,సిబ్బంది శాఖల సమన్వయం తో పనిచేయాలని, మలేరియా ప్రభావిత గ్రామాల్లో ఎక్కువ దృష్టి సారించి పక్కా ప్రణాళిక తో కార్యచరణ చేపట్టాలన్నారు. ముఖ్యంగా ఫీవర్ సర్వలెన్స్ ద్వారా ఇంటింటి సర్వే చేసి జ్వర లక్షణాలతో ఉన్న వారిని గుర్తించాలని,వెంటనే నిర్ధారణ పరీక్షలు జరిపి మలేరియా,డెంగ్యూ జ్వరాలుగా గుర్తిస్తే వెంటనే చికిత్స అందజేసి జ్వరం తగ్గే వరకూ పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు.దోమల వ్యాప్తి చెందకుండా డ్రైడే కార్యక్రమాలు పటిష్టంగా నిర్వహించి,ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని,పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు.దోమ తెరలు వినియోగించాలన్నారు. ఐఆర్ఎస్, యాంటీ లార్వా స్ప్రేయింగ్ అవసరమైన చోట సిబ్బంది చేయిం చాలన్నారు. హాస్టల్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి జ్వర లక్షణాలున్న వారికి వెంటనే పరీక్షలు జరపాలన్నారు. అనంతరం డిఎంవ టి. జగన్ మోహనరావు మాట్లాడుతూ జిల్లాలో మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని,మలేరియా జ్వర నిర్ధారణకు ఆర్.డి.టి,రక్త పూతలు(స్లైడ్స్)సేకరణ పరీక్షలు క్షేత్ర స్థాయిలో మరియు ఆసుపత్రుల్లో నిర్వహించడం జరుగుతుంద న్నారు. మలేరియా నియంత్రణకు ముందస్తు కార్యాచరణగా వచ్చే నెల మే15 నుండి మొదటి విడత స్ప్రేయింగ్(దోమల నియంత్రణ పిచికారీ) కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని,401 గ్రామాలు స్ప్రేయింగ్ కు ఎంపిక కాబడినవి అన్నారు.ఇప్పటికే వీటికి సంబంధించిన కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు.

# ఈదురు గాలి బీభత్సం.. తేలికపాటి వర్షం



**పార్వతిపురం రూరల్, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** గత కొద్ది రోజులుగా భానుడి ప్రతాపానికి గురై తీవ్ర ఉక్క పోతతో కాలం గడిపిన ప్రజానీకానికి కాస్త ఉపశమనం లభించింది. బుధవారం మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో పట్టణ వాసులతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ మధ్యకాలంలో భానుడి ప్రతాపానికి విలువలాడిన ప్రజలు ఒక్కసారిగా ఆకాశం మేఘావృతం కావడంతో ఆనందం వ్యక్తం చేశారు. దీనికి తోడు తేలికపాటి వర్షం పడటం అలాగే ఈదురుగాళ్లు బీభత్సం సృష్టించాయి. దీంతో ప్రధానంగా మామిడి రైతులు తీవ్రంగా నష్టం చూశారు .చేతికి వచ్చిన పంట చివరి దశలో గాలి మూలంగా నేలరాడంతో మామిడి రైతులు లబోదిబోమంటున్నారు. డివిజన్లో వేలాది ఎకరాల్లో మామిడి పంట సాగు అవుతుంది. మరి కొద్ది రోజుల్లో మామిడి పంట చేతికి అంది వచ్చే వేళ ఈదురుగాలి బీభత్సం సృష్టించడంతో మామిడికాయలని నేలరాలి దీంట్లో ఏం చేయాలో తెలియక మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఇదిలా ఉంటే అటు అధిక ఉష్ణోగ్రత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడి వడగళ్ల బారిన పడిన సంఘటన అనేకం. ఈ సమయంలో వర్షం పడే వాతావరణం మార్పు రావడంతో వృద్ధులతో పాటు అనేకమంది ఊపిరి పీల్చుకున్నారు.

# ముగిసిన 'రతాలమ్మతల్లి' పండుగ

- పూజారి అచ్యుతరావు వెల్లడి
- పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- లచ్చిరెడ్డి కుటుంబీకుల ఆధ్వర్యంలో అమ్మవారి పండుగ



**గరుబిల్లి, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** జియ్యమ్మవలస గ్రామంలో మూడు రోజులు పాటు నిర్వహించిన శ్రీరతాలమ్మతల్లి అమ్మవారి పండుగ బుధవారంతో ముగిసింది. ఆదివారం నుంచి ప్రారంభమైన శ్రీరతాలమ్మతల్లి అమ్మవారి పండుగ సందర్భంగా గ్రామంలోని ఆయా వీదులలో పాలజంగిడితో పాటు అమ్మవారి ఘటాలను ఊరేగింపు చేపట్టారు. అమ్మవారి ఘటాలు ఊరేగింపు సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా బుధవారం అనుపు పండుగ సందర్భంగా అమ్మవారి ఘటాలతో శ్రీరథాలమ్మతల్లి గుడి వద్దకు ఊరేగింపుగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివెళ్లి మొక్కులు చెల్లించుకున్నారని పూజారి లచ్చిరెడ్డి అచ్యుతరావు తెలిపారు.

# స్వతంత్ర అభ్యర్థిగా అక్కేనా నామినేషన్



**పార్వతిపురం రూరల్, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** పార్వతిపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా స్వతంత్రంగా పోటీ చేస్తున్న అక్కెన మధుసూదన్ రావు తన నామినేషన్ను బుధవారం సమర్పించారు. అభిమానులు ,స్నేహితులతో కలిసి మోహన్ రావు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి హేమలతకు అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనకు ఒక అవకాశం ఇస్తే సాయి శక్తుల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## ఆగని వైసీపీలోకి చేరికలు

### జోగారావు గెలుపే లక్ష్యంగా ముందుకి



**పార్వతిపురం రూరల్, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** వైసిపి పార్టిలోకి కార్యకర్తల చేరికలు ,వలసలు ఆగడం లేదు .ఎన్నికల సమీపిస్తున్న వేళ ఎక్కడికి అక్కడ వైసిపి ప్రభుత్వం పైన ఉన్న సానుభూతిపరులు స్వచ్ఛందంగా ఎమ్మెల్యే జోగారావు ఆధ్వర్యంలో పార్టీలోకి చేరుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం మండలంలోని నర్సిపురం గ్రామానికి చెందిన తటస్థ ఓటర్లు స్వచ్ఛందంగా ఆ గ్రామ వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పటివరకు జోగరాజుల్లో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని ప్రజలకు పూర్తిస్థాయిలో జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వాటన్నిటిని చూసి ఆసక్తులై తమ మద్దతును తెలుపుతున్నామని అన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్ గెలుపు కోసం సాయి శక్తుల కృషి చేస్తామని అన్నారు.

### గురువారం సాలూరులో ఉమ్మడి అభ్యర్థి

## గుమ్మడి సంధ్యారాణి నామీనేషన్



**మక్కువ, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** సాలూరులో కూటమి అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి నామీనేషన్ వేస్తున్నట్లు సాలూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త, మక్కువ మండల నాయకులు గేదెల రిషి వర్ధన్ బుధవారం ఒ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మక్కువ మండలం నలుమూలలా నుండి సుమారు 3 వేల మంది జనసైనికులు స్వచ్ఛందంగా హాజరవుతున్నట్లు ఆయన వెల్లడించారు అలాగే జరగబోయే ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజార్టీతో కూటమి అభ్యర్థి సంధ్యారాణిని గెలిపిస్తామని తెలిపారు.

17 సూర్య
శ్రీకాకుళం

## శ్రీ పైడితల్లి డాక్టర్ ప్లాజా
# ప్రారంభించిన కృష్ణ చైతన్య



**నరసన్నపేట, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం జగన్నాధపురం , మెయిన్ రోడ్డు శ్రీ పైడితల్లి డాక్టర్స్ ప్లాజా ను ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఎంపీపీ ఆరంగి మురళీధర్, మేజర్ పంచాయతీ సర్పంచ్ బుర్లల్లి శంకర్, యువజన విభాగం అధ్యక్షులు పాగోటి గోవిందరావు బుద్దల రాజశేఖర్ వార్డు సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నామినేషన్‌కు తరలి రండి : గొందు శంకర్



**శ్రీకాకుళం, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం శాసనసభ అభ్యర్థిగా టిడిపి తరఫున పోటీ చేస్తున్న గొందు శంకర్. తన నామినేషన్ కార్యక్రమానికి తరలిరావాలని నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నామినేషన్ కార్యక్రమం స్థానిక ఏడు రోడ్ల జంక్షన్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తూ కలెక్టరేట్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేయడం జరుగుతుందని, అభిమానులు పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్య లో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శంకర్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## సీఎం జగన్‌కి స్వాగతం పలికిన ఎచ్చెర్ల
# నియోజకవర్గం పార్టీ శ్రేణులు అభిమానులు



**రణస్థలం, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం జె.ఆర్.పురం పంచాయతీ రామతీర్థం జంక్షన్ వద్ద వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకాకుళం జిల్లాలో ఎచ్చెర్ల నియోజకవర్గంలో మేమంతా సిద్ధం బస్సు యాత్ర కార్యక్రమం ఎచ్చెర్ల నియోజకవర్గంలో చేరుకున్న సందర్భంగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి కి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం లో కార్పొరేషన్ చైర్మన్, ఎచ్చెర్ల నియోజకవర్గం ప్రత్యేక పరిశీలకులు, ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ చైర్మన్, ఎచ్చెర్ల నియోజకవర్గ ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, జె.సి.యస్ ఇంచార్జిలు, బూత్ కమిటీ కన్వీనర్లు, పి ఏ సి ఎస్ చైర్మన్లు, మహిళా అధ్యక్షురాల్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, సర్పంచ్లు, ఎంపీటీ సీలు, గ్రామ సచివాలయం కన్వీనర్లు, గృహ సారధులు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, సోషల్ మీడియా సైనికులు, ప్రజలు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న దేశం నాయకులు



**పలాస/మందస, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం మందస మండలంలో రోజురోజుకీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గౌతు శిరీష అడుగుజాడలో నదుద్దమని. మండలం ఉద్దానం ప్రజానీకం కోరుకుంటున్నారు. పలాస నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థిని గౌతు శిరీష, ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయి దు విజయాన్ని కాక్షిస్తూ మందస మండలం హరిపురం గ్రామంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ముమ్మర ప్రచారాన్ని చేపట్టారు. 2024 రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేయాలని సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని. ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాలిగం హరిపురం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు భావన దుర్యోధన. బమ్మిడి కర్రయ్య ..తాతారావు. కృష్ణారావు. మాజీ ఎంపీటీసీ బైరిశెట్టి గున్నయ్య కొట్ర వైకుంఠరావు ఏర్పుల జోగారావు, సింగుపురం వాసు వెంకటరావు రౌతు చిరంజీవులు సింగుపురం పాపారావు నల్ల షణ్ముఖరావు కె. సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా హనుమాన్

**శ్రీకాకుళం, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** థియేటర్, ఓటీటీలోనూ ప్రేక్షకులను ఆకట్టుకున్న సినిమా హనుమాన్, డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో నిర్మాత నిరంజన్ రెడ్డి సమర్పణలో రూపొందిన సినిమా వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ జీ తెలుగు అందిస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు బుల్లితెరపై హనుమాన్ ఆగమనం ఈ ఆదివారం ఏప్రిల్ 28 సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుందన్నారు. ఆకట్టుకునే కథ, యాక్షన్ సిక్వెన్స్, హనుమంతు, మీనాక్షి ల ప్రేమ వంటి అంశాలతో ఆసక్తికరంగా సాగే ఈ సినిమా ప్రేక్షకులను ప్రతిక్షణం ఉత్కంఠకు గురిచేస్తుందనడంలో సందేహం లేదని. ప్రేమ, ధైర్యం, దైవత్వంతో ముడిపడి ఉండే హనుమాన్ సినిమా ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుందన్నారు హనుమాన్తో సినిమాతో పాటు మరిన్ని సర్ప్రైజ్లను అందిస్తోందని ఇందులో భాగంగా నిర్వహిస్తున్న సెల్ఫీ కాంటెస్ట్లో పాల్గొని కళ్లుచెదిరే కిచెన్ ఐటెమ్స్ను బహుమతులుగా పొందవచ్చన్నారు ఇందుకోసం మీ పిల్లలకి ఇష్టమైన సూపర్హీరో గెటప్ వేసి వారితో ఒక సెల్ఫీ తీసుకుని 9966034441 నెంబర్కి మిస్డ్ కాల్ ఇవ్వాలి, లేదంటే టీవీ స్క్రీన్పైన కనిపించే క్యూ ఆర్ కోడ్ని స్కాన్ చేసి కూడా సెల్ఫీని అప్లోడ్ చేయవచ్చని. విజేతల వివరాలను హనుమాన్ సినిమా ప్రసార సమయంలో ప్రకటిస్తారన్నారు.

# వైస్సార్సీపీ పార్టీని వీడి టీడీపీలో చేరిక

## ఆహ్వానించిన బగ్గు రమణమూర్తి

**నరసన్నపేట, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం సుందరపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా వైసీపీని వీడి టిడిపిలో చేరిన నాయకులు మెండ బాదం నాయుడు, గొద్దు ఢిల్లీ మరో 50 కుటుంబాలు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఉమ్మడి కూటమి టీడీపీ అభ్యర్థి బగ్గు రమణమూర్తి, యువ నాయకులు బగ్గు సునీల్ కు ఘన స్వాగతం పలికిన గ్రామ నాయకులుకార్యకర్తలు.అనంతరం గ్రామంలో గల విధుల్లో పర్యటించి ఇంటి – ఇంటికి వెళ్లి ఉమ్మడి కూటమి మినీ మ్యానిపెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలనువివరిస్తూ,అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం అని కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రానికి అభివృద్ధి పరిచేందుకు త్రిమూర్తులా మోడీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ జట్టుగా ఏర్పడి ఉమ్మడి కూటమితో మీ ముందుకు వస్తున్నామని ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి, ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ప్రచారం నిర్వహించారు. మే13న జరిగే ఎన్నికల్లో ఈ వైకాపా ప్రభుత్వానికి సాగనంపి రాష్ట్ర అభివృద్ధి కొరకు యువత అభివృద్ధి కొరకు బడుగు బలహీన వర్గాల ఉన్నతికి సైకిల్ గుర్తుపై



ఓటువేసిఅఖండమెజారిటీతోగెలిపించవలసిందిగా అభ్యర్థించి,వైసీపీ పార్టీని విడి టీడీపీ పార్టీలో చేరిన మెండ బాదం నాయుడు, గొద్దు ఢిల్లీ, తమాడ నారాయణ రావు,త్రినాథ రావు, పాగోటు రాము, బోనేల రాము లను పార్టీ కండువా వేశి టీడీపీ పార్టీలోకి ఆహ్వానించిన కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి మరియు మండల నాయకులు. ఈ ప్రచారంలో టిడిపి నాయకులతో పాటు జనసేన బిజెపి మిత్రపక్ష నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీని వీడి టిడిపిలో చేరిన వైసీపీ మాజీ ఎంపీపీ తమ్మినేని భూషణ్ రావు



**నరసన్నపేట, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గంలో కీలక నేతలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. పోలాకి మండలం మాజీ ఎంపీపీ తమ్మినేని భూషణరావు బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం జిల్లా పర్యటనలో సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చం నాయుడు నరసన్నపేట సీనియర్ నాయకులు మాజీ శాసన సభ్యులు, ఉమ్మడి కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి, పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్ ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పోలాకి మండల కీలక నేత మాజీ ఎంపీపీ తమ్మినేని భూషన్ తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చంద్రబాబు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో వైవీపీ పార్టీని విడి టీడీపీలో పార్టీలో చేరిన మాజీ డీసీసీబీ చైర్మన్ డోల జగన్, జలుమూరు జడ్పీటీసి ప్రతినిధి మెండ రాంబాబు ,సర్పంచ్, వెలమ కార్పొరేషన్ చైర్మన్ ప్రతినిధి పంగ బావాజీ నాయుడు మరియు నియోజకవర్గ కీలక నేతలు పాల్గొన్నారు వారిని చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని, నియోజకవర్గ అభివృద్ధి ని దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం పార్టీలో చేరడం సంతోషమని భావిస్తూ అభినందించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొందడానికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని చంద్రబాబు అన్నారు.

# ఉద్దానం రైతాంగాన్ని ఆదుకుంటాం : గౌతు శిరీష

**పలాస, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** వజ్రపుకొత్తూరు మండలం గరుడబద్ర లో ఇంటింటా ప్రచారం చేసిన గౌతు శిరీష. ఉద్దానం అంటే ఉద్యానవనమని కొబ్బరి జీడు రైతులకు ప్రదాన ఆదాయమని. జీడి కి గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నారని . కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే జీడి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు, అలాగే మహిళలకు జీడి, కొబ్బరి ఆధారిత పరిశ్రమలు నెలకొల్పి మహిళలకు ఆదాయవనరులుగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి వారికి అండగా ఉండేది టీడీపీనేనని టీడీపీ కూటమి అభ్యర్థి గౌతు శిరీష పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. చంద్రబాబు సీఎం అయిన వెంటనే ఆ పథకాలను అమలు చేస్తారని తెలిపారు. టీడీపీ బడుగుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిందన్నారు. అలాగే రైతులకు, కూలీలకు కూడా ఉపాధి కల్పించిందన్నారు. వైసీపీ ప్రభు త్వం ప్రజలకు సుపరిపాలన అందించలేక పోయిందన్నారు. కూ టమి అధికారంలోకి వస్తే చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని తెలిపారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కింజరాపు రామ్మోహన్ నాయుడు ని,



గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సూరాడ మోహనరావు, ఉమామహేశ్వరరావు మురిపింటి నారాయణ, కొంచాడ మోహనరావు, చెక్క లక్ష్మి నారాయణ, ధనుంజయ, అప్పలస్వామి, తామాడ అప్పలస్వామి ,బత్తిని హేమ, కోనేరు వల్లభరావు, ఆదినారాయణ, సాంబమూర్తి, అంబటి నారాయణ, రాజశేఖర్, శశి భూషణ్, దుర్యోధన, దానయ్య, శాంతమూర్తి, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శృంగవరపుకోట అసెంబ్లీ టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన కోళ్ల లలిత కుమారి

**లక్కవరపుకోట, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** విజయనగరం ఎస్ కోట నియోజకవర్గ %టీజూ% కూటమి అభ్యర్థి %డ% మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి గారు ఎస్ కోట లో నామినేషన్ దాఖలు చెయ్యడానికి లక్కవరపుకోటలో తన ఇంటి నుండి కార్లు మరియు బైక్ లతో పెద్ద ఎత్తున భారీ ర్యాలీతో మొదలై ఎస్.కోట దుర్గాదేవి గుడికి భారీ ర్యాలీగా చేరుకొని దుర్గాదేవి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తహసీల్దార్ కార్యాలయంలోకి వెళ్లి నామినేషన్ దాఖలు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో పాల్గొనేందుకు లక్కవరపు కోట లోని అన్ని గ్రామాల నుంచి కొత్తవలస వేపాడ జామి మండలాల నుంచి నాయకులూ కార్యకర్తలు అధిక సంఖ్యలో ఎల్ కోటకు తరలి వచ్చారు ఈ ఊరేగింపులో రాష్ట్ర అధికార ప్రతినిధి లిశ్రీ గొంప కృష్ణ , టీడీపీ రాష్ట్ర కార్యదర్శిలు ఇందుకూరి సుధారాణి, రాయవరపు చంద్రశేఖర్, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్



లివబ్బిన సత్యనారాయణ, విశాఖ పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ చొక్కాకుల జగదీశ్వరి మరియు టీడీపీ జనసేన బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అరాచకపు పాలన మాకొద్దు.. మంత్రి సీదిరి అభివృద్ధే మాకు ముద్దు

## మంత్రి డాక్టర్ సీదిరికే మా ఓటు

**పలాస/మందస, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలో రోజురోజుకీ కొత్త మలుపు తిరుగుతుంది టిడిపికి చెందిన ముఖ్య నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు వైసీపీ చేరడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని రాజకీయ నాయకులు పలాస మండలం, తర్లాకోట గ్రామం నుండి సుమారు 70 మంది గ్రామస్తులు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గారి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిలో సంధ్య, రేణుక, కుమ్ముదుని, రామ, భాను, భోగి, అప్పలమ్మ, జున్ను, పార్వతి, దమయంతి, కుంతీ, బొన్ని, నందిని, భాస్కరు, కామేశ్వర్, మధు, సమీర్, దుంబ్రు, నరసింహ, గౌరవంగా, ప్రఫుల్ల, భూమిని, శివ, రమేష్, రాజేష్, పెద్ద ఢిల్లీ, పవన్, గోవిందు, సురేష్, సంతోష్, పవన్, నాయక్, బొందుమల్లి, దీనబంధు, సంతు, జంగం, దామోదర్, చిన్న గణేష్ మరియు తదితరులు ఉన్నారు.. వీరందరికీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అరాచకపు పాలన మాకొద్దు.. మంత్రి డాక్టర్ సీదిరి అభివృద్ధే మాకు ముద్దు..60 సంవత్సరాలు మా ప్రాంతాన్ని గాలికొదిలేసిన మీ గౌతు కుటుంబానికి మరలా పట్టం కట్టాలా?చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకోవడానికి ప్రయత్నం చేస్తున్న యార్లగడ్డ వెంకన్న ఆగడాలు ఇక చెల్లవు..స్థానిక నాయకులు మంత్రి డాక్టర్ సీదిరికే మా ఓటు అంటూ తెలుగుదేశం



పార్టీని విస్మరించి గ్రామమంతా సమైక్యమై మంత్రి డాక్టర్ సీదిరి సమక్షంలో పార్టీలో చేరారు. ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గారిదేనని,అవగాహన లేని యార్లగడ్డ శిరీషాకు మేము ఓటు వేసే ప్రసక్తే లేదని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొర్ల శివ కృష్ణ(సంతు), చిత్తరంజన్ నాయక్, బుధు, కలియా బెహరా తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు గిట్టుబాటు ధర

**పలాస/మందస, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం గరుడబద్ర లో బుధవారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటింటా ప్రచారం చేసిన గౌతు శిరీష. ఉద్దానం అంటే ఉద్యానవనమని కొబ్బరి జీడు రైతులకు ప్రదాన ఆదాయమని. జీడి కి గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నా రని . కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే జీడి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు, అలాగే మహిళలకు జీడి, కొబ్బరి ఆధారిత పరిశ్రమలు నెలకొల్పి మహిళలకు ఆదాయవనరులుగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి వారికి అండగా ఉండేది టీడీపీనేనని తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి గౌతు శిరీష పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. చంద్రబాబు సీఎం అయిన వెంటనే ఆ పథకాలను అమలు చేస్తారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రజా సంక్షేమ కోసం పుట్టిందని బడుగుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిందన్నారు. అలాగే రైతులకు, కూలీలకు కూడా ఉపాధి కల్పించిందన్నారు. వైసీపీ ప్రభు త్వం ప్రజలకు సుపరిపాలన అందించలేకపోయిందన్నారు. కూ టమి అధికారంలోకి వస్తే తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని తెలిపారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కింజరాపు రామ్మోహన్ నాయుడు ని, గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సూరాడ మోహనరావు,



ఉమామహేశ్వరరావు మురిపింటి నారాయణ,కొంచాడ మోహనరావు, చెక్క లక్ష్మి నారాయణ, ధనుంజయ, అప్పలస్వామి,తామాడ అప్పలస్వామి ,బత్తిని హేమ, కోనేరు వల్లభరావు, ఆదినారాయణ, సాంబమూర్తి, అంబటి నారాయణ, రాజశేఖర్ , శశి భూషణ్, దుర్యోధన, దానయ్య, శాంతమూర్తి, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.పి రామ్మోహన్ టిడిపి
# లోక్ సభ అభ్యర్థిగా నామినేషన్



**శ్రీకాకుళం, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం తెలుగుదేశం పార్టీలోక్ సభ అభ్యర్థిగా ప్రస్తుతం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి మనజీర్ సమూన్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు, కింజరాపు అచ్చం నాయుడు, మాజీ మంత్రి గౌతు శివాజీ, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరి వరప్రసాద్ పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి సమక్షంలో టిడిపి నుంచి
# వైసీపీలోకి చేరిన పలువురు నేతలు



**రణస్థలం, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** ఎచ్చెర్ల నియోజకవర్గం ఎచ్చెర్ల మండలం అక్కివలస నైట్ స్టే పాయింట్ వద్ద ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో టీడీపీ పార్టీ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నేతలుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం రణస్థలం పంచాయతీ ఎంపీటీసీ మజ్జి గౌరి,టీడీపీ ఉపాధ్యక్షుడు మజ్జి రమేష్, రణస్థలం మండలం మాజీ ఎంపీపీ గొర్లె విజయకుమార్,సీనియర్ నేత డాక్టర్ రామారావు,కార్యకర్తలు లుకలాపు దుర్గారావు,పైడిపల్లి పండు తదితరులు టిడిపిని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీని నమ్ముకున్న వారికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీను, శ్రీకాకుళం జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్,రణస్థలం మండలం మాజీ ఎంపీపీ గొర్లె పరిమళ తదితరులు ఉన్నారు.

# పలాసలో వైసిపి నుంచి టిడిపికి చేరికలు పరంపర



**పలాస/మందస, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలో రోజు రోజుకి తెలుగుదేశం పార్టీ కి ప్రజా ఆదరణ పెరుగుతుంది వైసిపి నుండి టిడిపికి రోజురోజుకీ కార్యకర్తలు శిరీష అడుగుజాడల నడుస్తామని గ్రామ అభివృద్ధి తెలుగుదేశం పార్టీ కే సాధ్యమవుతుందని భావించి దేశం పార్టీలోకి చేరుతున్నారు. మందస మండలం నర్సింగిపురం పంచాయతీ రాయికోల, భాతుపు రం గ్రామాలకు చెందిన వైసిపి ముఖ్య కార్యకర్తలు వైసిపి నీ వీడి టిడిపి లో చేరిక. పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన పలాస నియోజకవర్గం సమన్వయకర్త వెంకన్న చౌదరి పలాస నియోజవర్గంలో వైసిపి నుంచి టిడిపి లో కి చేరికలు పరంపర కొనసాగుతోంది. ఈ నియోజకవర్గ అభివృద్ధి జరగనున్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు కావాలన్నా తెలుగుదేశం పార్టీకి సాధ్యమని అన్నారు30 మంది వైసిపి కార్యకర్తలు వైసిపి నీ వీడి టిడిపి లో చేరారు.. పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిరు తదితరులు పార్టీ లో చేరారు. తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సేవలో ఆర్టీసీ బస్సులు లేక
# ప్రయాణీకులు ఇక్కట్లు

## ప్రయాణీకులు సేవలు విస్మరించి టెక్కలి సభకు బస్సులు తరలింపు



**కొత్తూరు, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** ప్రజల సేవలు విస్మరించిన ఆర్టీసీ జగనన్న సేవలో నిమగ్నం కావడం వల్ల, బస్సులు లేక బుధవారం మండుటెండలో ప్రజలు నానా ఇబ్బందులకు గురయ్యారు. టెక్కలి లో నిర్వహించిన సిద్ధం బస్సు యాత్రకు జనసమీకరణ కోసం ఆర్టీసీ బస్సులు వేశారు. ఒక్క కొత్తూరు మండలానికే పార్వతీపురం, పాలకొండ సుమారు డిపోల నుండి సుమారు 45 బస్సులు కేటాయించారు ప్రతీ సచివాలయం పరిదికి బస్సులు పంపించారు. జనాభా బట్టి పెద్ద సచివాలయాలకు అదనం గా బస్సులు పంపించారు. ఉదయం ఎనిమిది గంటలకే బస్సులు వారికి కేటాయించిన గ్రామాలకు చేరుకొన్నాయి. ఎప్పటి వలే బస్సుల కోసం ప్రజలు వివిధ ప్రాంతాలకు పనులు కోసం వెళ్లే ప్రజలు ఆయా గ్రామాల బస్ స్టేజి లవద్ద బస్సుల కోసం గంటల తరబడి వేచిచూసిన బస్సులు రాలేదు. మండు టెండలో వేసి చూసి చూసి ఆటోలు, ప్రైవేట్ వాహనాలు పైవెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడింది.కొత్తూరు ఆర్టీసీ కాంప్లెక్స్ లో ప్రజలు గంటల తరబడి వేసి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. రాత్రి ఏడు గంటల వరకు తీవ్ర రద్దీ తో బస్సుల కోసం పడిగాపులు పడ్డారు. చిన్న పిల్లలు, వృద్దులు పడిన ఇబ్బందులు వర్ణాతీతం. ఆటో యజమానులు ప్రయాణీకులు వద్దనుండి అధిక చార్జీలు ముక్కు పిండి వసూలు చేయడం గమనార్హం.శ్రీకాకుళం బత్తిలి, విశాఖ , విజయవాడ, పలాస, పాలకొండ, ఒడిశా తదితర ప్రాంతాలకు వెళ్ళాల్సిన ప్రయాణీకులు అనేక యిబ్బందులు ఎదుర్కొన్నారు.

# బాబు సూపర్ సిక్స్ తోనే అభివృద్ధి:బగ్గు రమణమూర్తి

## జొన్నాం గ్రామము నుండి టిడిపిలోకి చేరికలు



**నరసన్నపేట, ఏప్రిల్ 24, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం, వనిత మండలం పంచాయతీ జొన్నాం గ్రామంలో టిడిపి కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేస్తూ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు నీలాపు రామకృష్ణతో పాటు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో బగ్గు రమణమూర్తి, డోల జగన్ సమక్షంలో పార్టీలో చేరారు. జొన్నాం గ్రామంలో తెలుగుదేశం పట్ల సానుభూతిపరులు ఉండడం ఎంతో సంతోషంగాఉందని, మీ అందరికీ అన్ని విధాల అన్నివేళలా అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా డోల జగన్, బగ్గు రమణమూర్తి వ్యాఖ్యానించారు.

## నామినేషన్ వేసిన కూటమి ఎంపీ అభ్యర్థి సీ.ఎం రమేష్

అనకాపల్లి, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్: అనకాపల్లి పార్లమెంట్ కూటమి ఉమ్మడి భాజపా అభ్యర్థి ఎంపీ అభ్యర్థి సీ.ఎం రమేష్ బుధవారం తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతబ్బాయిలతో కలసి అనకాపల్లిలో కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 11.05 నిముషాలుకురెండు సెట్ల నామినేషన్ పత్రాలను అఫిడవిట్ రూపంలో జిల్లా ఎన్నికల అధికారి రవి పట్నాన్ శెట్టికి సమర్పించారు.నామినేషన్ దాఖలు చేసిన అనంతరం బయటకు వచ్చి మీడియాతో మాట్లాడుతూ అనకాపల్లిలోని ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాలమ్మ గుడికి కుటుంబ సమేతంగా కలసి వెళ్లి నూకాంభిక అమ్మవారు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు అనంతరం ముఖ్యమైన నాయకులు, అభిమానులుతో కలసి నామినేషన్ దాఖలు చేశామన్నారు. రాష్ట్రంలోని అరాచక పాలన నుంచి విముక్తి కోసం ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని, కేంద్రంలో ప్రధానిగా మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు సీఎం కావడం ఖాయమన్నారు. వీరిద్దరి సహకారంతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ 5 ఏళ్ల కాలంలో అక్రమ కేసులు పెట్టి వేధించిన వారిని వదిలేది లేదన్నారు. కక్ష తో వ్యవహరిస్తున్న ఏ అధికారిని కూడా వదలమని హెచ్చరిస్తూ నిన్న రాత్రి మా బంధువులు, మా సన్నిహితులు ఉంటున్న హెూటల్ కు వచ్చి సోదాలు పేరిట అసభ్య పదజాలం ఉపయోగించారని వారి మీద నేను రాష్ట్ర, కేంద్ర స్థాయిలో ఫిర్యాదులు చేస్తాం అని తెలియజేసారు. అలాగే సాయంత్రం నిర్వహించే విజయిభవ ర్యాలీ రాష్ట్రము మొత్తం చూసేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని ముఖ్య అతిధిగా కేంద్ర మంత్రి రాజనాధ్ సింగ్ విచ్చేస్తున్నారని సభను విజయవంతం చేయాలి అని ఆయన కోరారు

## జన ప్రభంజనం నడుం
## దక్షిణ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ నామినేషన్

విశాఖపట్నం, ఏప్రిల్ 24, మేజర్న్యూస్ ఎటు చూసినా జనం....సముద్రం లా ఉప్పొంగిన జన జాతరకిక్కిరిసిన పూర్ణా మార్కెట్ నుంచి జగదాంబ వరకు రోడ్లు వాడ వాడలా నుంచి వంశీకృష్ణ శ్రీనివాస్ నామినేషన్ కు తరలివచ్చిన దక్షిణ నియోజకవర్గందక్షిణ నియోజకవర్గ జనసేన , టీడీపీ , బిజెపి శ్రేణులు భారీ ర్యాలీ గా తరలి రావడంతో బుధవారం దక్షిణ వీధులు కిక్కిరిసిపోయాయి. పూర్ణా మార్కెట్ నుంచి జగదాంబ , చౌల్ట్రీ వరకు ఉప్పొంగిన కెరటంలా, యువత ,మహిళలు కోలాహలంగా నృత్యాలు చేస్తూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి జేజేలు కొడుతూ ర్యాలీ గా చౌల్ట్రి ఎమ్మార్వో కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అట్టహాసంగా దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా వంశీకృష్ణ నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా అభిమానులు ఏర్పాటు చేసిన భారీ క్రెన్ సహాయంతో వేసిన గజమాల, కేరళ మంగళ వాయిద్యాలు, కోలాటం, చిరుతలు, గరిడి, సంప్రదాయ కార్యక్రమాలు, డప్పులుతో ఆయా ప్రాంతాలు ప్రజా ప్రభంజనంతో హెూరెత్తాయి . కార్యక్రమంలో విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ, పెద్దలు బాబ్జీ , సుధాకర్, శివ ప్రసాదరెడ్డి, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## భారీ ర్యాలీ అనంతరం పల్లా నామినేషన్

- పసుపు పచమైన గాజువాక రోడ్లు

-జై పల్లా, జై చంద్రబాబు నినాదంతో మారుమ్రోగిన గాజువాక వీధులు



గాజువాక, మేజర్ న్యూస్ భారీ ర్యాలీ తో బయలుదేరి తెలుగుదేశం పార్టీ బీజేపీ జనసేన కూటమి గాజువాక నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. నియోజ కవర్గంలోని నలుమూలల నుంచి గాజువాక టీడీపీ కార్యాలయానికి చేరుకున్న కూటమి శ్రేణులతో కలిసి వెళ్లి గాజువాక కుంచుమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కొత్తగాజువాక మీదుగా పాత గాజువాక ర్యాలీ 60 అడుగుల రోడ్డు, కణితి రోడ్ మీదిగా జగ్గు జంక్షన్ వరకు కొనసాగింది. భారీ ర్యాలీ అనంతరం కూటమి ముఖ్య నాయకులు, మద్దతు దారులతో గాజువాక తహసిల్దార్ కార్యాలయం చేరుకున్న పల్లా శ్రీనివాసరావు కూటమి అభ్యర్థిగా బుధవారం నామినేషన్ గాజువాక రిటర్నింగ్ అధికారి వద్ద దాఖలు చేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో గాజువాక కూటమి అభ్యర్థిగా నియమించిన చంద్రబాబు నాయుడుకు, తెలుగుదేశం, జనసేన ,బిజెపి నాయకులకు, అభిమానులకు అత్యంత అభిమానం చూపిస్తున్న కూటమి శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. తన విజయానికి కృషి చేయాల్సిందిగా ప్రతి ఒక్క కార్యకర్తను ఓటర్ ను ను ఆయన అభ్యర్థించారు. అనంతరం ముహూర్తం సమయానికి రిటర్నింగ్ అధికారికి పల్లా శ్రీనివాసరావు నామినేషన్ పత్రాన్ని అందజేశారు.పల్లా వెంట కూటమి నాయకులు జనసేన నాయకులు కోన తాతారావు, బిజెపి నాయకులు కరణం రెడ్డి నర్సింగరావు, తెలుగుదేశం నాయకులు ఉన్నారు.

## నామినేషన్ వేసిన ఎంపీ అభ్యర్థి మెట్టా రామారావు

**ఉత్తరాంధ్ర ప్రత్యేక రాష్టాన్ని సాధిస్తా**
**ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ: మెట్ట రామారావు నామినేషన్ వలసల లేని ఉత్తరాంధ్రగాతిర్చి దిద్దుతా- స్థానిక నాయకులని ఎంపీ గా గెలిపించండి**

అక్కయ్యపాలెం ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ : ఉత్తరాంధ్ర ను ప్రత్యేక రాష్ట్రంగా సాధించుకుంటామని.. విశాఖ ఎంపీగా గెలిచి వలసలు లేని ఉత్తరాంధ్ర గా అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్ట రామారావు అన్నారు. బుధవారం విశాఖలో తమ పార్టీ తరఫున పార్లమెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... 30 ఏళ్ల నుంచి స్థానిక ఇతరులను ఎంపీగా ఎన్నుకోవడం దురదృష్టకరమని విచారణ వ్యక్తం చేశారు. విశాఖ నుంచి మా పార్టీ నుండి ఎంపీ గా ఎన్నికై ఉత్తరాంధ్రను అభివృద్ధి పథంలో నడిపిస్తానని రామారావు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధి కల్పన రైతాంగ సమస్యలను పరిష్కరిస్తామని ఆశ భవన వ్యక్తం చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, మేధావి వర్గం, మహిళలు ఇతరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా నారాయణ చక్రవర్తి నామినేషన్



నక్కపల్లి(మేజర్ న్యూస్)పాయకరావు పేట అసెంబ్లీ నియోజకవర్గానికి నారాయణ చక్రవర్తి బుధవారం నామినేషన్ ఆర్వో గీతాంజలికి అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ జెండా మోస్తూ పార్టీ కోసం పని చేశానని చెప్పారు. కొందరు స్వార్ధ రాజకీయం వల్ల పార్టీ తరపున తనకు టికెట్ లభించలేదని స్థానికులు కాకుండా స్థానికేతర్లకు టికెట్ కేటాయించారని ఇది సహించలేకే కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని తెలిపారు.పార్టీ క్యాడర్ మొత్తం నావెంట ఉన్నారని,నాలుగు మండలాల అధ్యక్షులు నాతోనే ఉన్నారన్నారు.ప్రస్తుత అభ్యర్థి ఎవరిని పట్టించుకోకుండా వ్యవరిస్తున్నారని చెప్పారు.

# హెూరా హెూరీగా వైసిపి, టిడిపి అభ్యర్థుల నామినేషన్

**-ఇరు పార్టీ అభ్యర్థుల నామినేషన్ లో జనసంద్రమైన గాజువాక**

**- నామినేషన్ వేసేందుకు ఒకేసారి వచ్చిన ఇద్దరు ప్రత్యర్థులు**

**-అభ్యర్థుల ర్యాలీలను నిలువురించడంలో పోలీసులు విఫలం**

**-రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద జై జగన్ జై చంద్రబాబు నినాదాలు**

**-ఎండలో గంటల తరబడి నిలుచున్న మంత్రులు**

గాజువాక ,మేజర్ న్యూస్లవైసిపి అభ్యర్థి గుడివాడ అమర్ నాథ్, టిడిపి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు భారీ ర్యాలీ అనంతరం గాజువాక తాసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వద్దకు చేరుకొని నామినేషన్ను దాఖలు చేశారు. ఇరు పార్టీల భారీ ర్యాలీలో గాజువాక అంతా జనసంద్రంతో నిండుకుంది. నామినేషన్ వేసేందుకు గుడివాడ అమర్నాథ్ మింది నుంచి జింకు గేటు మీదగా పాత గాజువాక చేరుకొని అక్కడ నుంచి 100 అడుగుల రోడ్లో ఉన్న రిటర్నింగ్ అధికారి కార్యాలయమునకు చేరుకున్నారు. అంతకుముందే భారీ ర్యాలీతో బయలుదేరిన టిడిపి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు కుంచుమాంబ గుడి దగ్గర నుంచి ర్యాలీ తో



బయలుదేరి కొత్త గాజువాక, మరల పాత గాజువాక చేరుకుని అక్కడ నుంచి కణితి రోడ్డు జగ్గు జంక్షన్ మీదిగా రిటర్నింగ్ అధికారి కార్యాలయం చేరుకుని నామినేషన్ దాఖలు వేయడానికి లోపలికి వెళ్లారు. పల్లా శ్రీనివాసరావు లోపలికి వెళ్లే సమయంలో వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ భారీ ర్యాలీతో వంద అడుగులకు చేరుకోవడంతో ఇరువర్గాలు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించారు. తిరువూరు పార్టీ ర్యాలీలను నిలువరించడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారు. ఇరు పార్టీ కార్యకర్తలు అభిమానులు జై జగన్ జై చంద్రబాబు నినాదాలతో ప్రాంతమంతా హెూరెత్తింది.పాత గాజువాక మీదుగా భారీ ర్యాలీతో చేరుకొని 100 అడుగుల రోడ్లో మంత్రులు బస పాత గాజువాక మీదుగా భారీ ర్యాలీతో చేరుకొని 100 అడుగుల రోడ్లో మంత్రులు బొత్స సత్యనారాయణ, అమర్నాథ్, ఎమ్మెల్యే నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు , మేయర్ గంటల తరబడి ఎండలోనే నిలబడిపోయి ఉన్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకున్న గుడివాడ అమర్నాథ్ కొంతసేపు లోపలికి వెళ్ళకుండా పోలీసులు వాకింగ్ బాగా దానికి కొంతసేపు లోపలికి వెళ్లకుండా పోలీసులకు అమర్నాథ్ కు రిటైర్నింగ్ కార్యాలయం ముందు కొంతసేపు వాదన జరిగింది. అనంతరం 2 గంటల ప్రాంతంలో తన నామినేషన్ రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

# అట్టహాసంగా అమర్నాథ్ నామినేషన్

**గాజువాక రహదారులన్నీ జనంమయం**

**పార్టీ పెద్దలతో కలిసి నామినేషన్ దాఖలు చేసిన అమర్నాథ్**

**నామినేషన్ ఘట్టం విజయవంతం కావడంతో వైసీపీ శ్రేణుల్లో పెరిగిన జోష్**

గాజువాక, మేజర్ న్యూస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు నడుమ భారీ ర్యాలీతో అట్టహాసంగా వైఎస్సార్సీపీ అభ్యర్థి గుడివాడ అమర్ నామినేషన్ వేశారు.ఎటు చూసినా జనం కేరింతలు కొడుతూ కదం తొక్కిన కార్యకర్తలు నృత్య, వాయిద్యాలతో గాజువాక పట్టణం దద్దరిల్లిపోయింది. గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బుధవారం అమర్నాథ్ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో చోటు చేసుకున్న సన్నివేశాలు. ఎన్నికల ప్రక్రియలో తొలి ఘట్టమైన నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమం, అమర్నాథ్ విజయోత్సవంగా సాగింది అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.. ఆడ, మగ చిన్న, పెద్ద తేడా లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకుని, ఫ్యాన్ గుర్తును చూపుతూ కేరింతలు కొడుతూ, నృత్యాలు చేస్తూ పార్టీ కేడర్ అంతా అమర్నాథ్ ప్రయాణిస్తున్న వాహనానికి ముందు వెనక నడవడం చూస్తే, ఈ ఎన్నిక వైసిపికి వన్ సైడ్ అవుతుంది అన్నది అర్థమవుతోంది. ఇదంతా ఒక ఎత్తు అయితే, గాజువాక నియోజకవర్గంలో అడుగుపెట్టిన రెండు నెలల్లోనే క్యాడర్ ను అంతా తన వైపు తిప్పుకొని అమర్నాథ్ విజయ పదాన ముందుకు సాగుతూ ఉంటే ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. బుధవారం జరిగిన ఈ నామినేషన్ ఉత్సవ తీరును చూసి ప్రత్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా పోతోందని చెప్పటంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. వీటన్నిటికీ మించి నామినేషన్ పర్వాన్ని చూసిన చాలామంది గాజువాకలో అమర్నాథ్ గెలుపు ఖాయమంటూ మౌత్ టాక్ వినిపించిందినామినేషన్ దాఖలు చేయడానికి ముందు బుధవారం ఉదయం మంత్రి అమర్నాథ్ సింహాచలం వెళ్లి నరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఆయన పెద్దల వద్ద ఆశీర్వాదాలు తీసుకుని అనంతరం మింది ఆయన నివాసం నుంచి భారీ ర్యాలీతో బయలుదేరి జింక్ గేట్ వద్దకు చేరుకుని అక్కడ ఉన్న పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కొత్తగాజువాక, సినిమా హాల్ కూడలి, పాత గాజువాక, చినగంట్యాడ ప్రాంతాల మీదుగా భారీ ర్యాలీతో ముందుకు సాగారు. మార్గమధ్యలో అమర్నాథ్ అభిమానులు గజమాలలతో అమర్నాథ్ను, వై.వి.సుబ్బారెడ్డిని సత్కరించారు. సుమారు మూడున్నర గంటల పాటు ఈ ర్యాలీ కొనసాగింది. అనంతరం గాజువాక లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకుని అమర్నాథ్ రెండు సెట్ల నామినేషన్ ఆయన సతీమణి హిమ గౌరి రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సమయంలో ఆయన వెంట ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య, అమర్నాథ్ తల్లి గుడివాడ నాగమణి, ఆయన సతీమణి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఊరుకూటి అప్పారావు ఉన్నారు.

నామినేషన్ ప్రక్రియ పూర్తి ఆయన తరువాత అమర్నాథ్ మాట్లాడుతూ తన నామినేషన్ కు తరలి వచ్చిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తన నామినేషన్ ప్రక్రియను ఏవిధంగా విజయవంతం చేశారో అదే విధంగా వచ్చే నెల 13న జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఉత్తరాంధ్ర కో ఆర్డనేటర్, రాజ్యసభ సభ్యులు వై వీ సుబ్బారెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, నగర మేయర్ గొలగాని హరివేకంట కుమారి, మాజీ మేయర్ పులుసు జనార్దన్, మంత్రి రాజశేఖర్ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు

# భారీ జనాలు నడుమ అవంతి నామినేషన్

భీమునిపట్నం, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ : భీమిలిలో బుధవారం జరిగిన వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు నామినేషన్ భారీ జనాలు నడుమ జరిగింది. భీమిలీ నియోజకవర్గంలో వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎం.పి.పి.లు, కార్పొరేటర్లు, సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు తమ మద్దతు తెలియజేశారు. భీమిలి, పద్మనాభం, ఆనందపురం మండలాల నుండి పంచాయతీల నుండి మధురవాడ పలు ప్రాంతాల నుంచి ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లలో అవంతి అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. కోలాటాలు, తప్పెడు గుళ్ళు, డాన్స్ లు, తీన్ మార్ డప్పులు, వేషదారులతో భీమిలీ బీచ్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశానికి అవంతి శ్రీనివాసరావు ర్యాలీగా తరలివొచ్చి పార్టీ అభిమానులతో మాట్లాడారు. ఈ ఎన్నికల యుద్ధం పేదవారికి పెత్తం దార్లకు మధ్య జరుగుతుందని, జగన్ మోహన్ రెడ్డి ఒక్కరినీ ఎదిరించలేక కూటమితో అభ్యర్థులువస్తున్నారని గెలిచినా, గెలవక పోయిన వీరు అయిదు సంవత్సరాలు కనపడరు అని దాచుకోవడానికి, దోచుకోవడానికి వస్తారని ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి తనని, ఎం.పి అభ్యర్థి బొత్స ఝాన్సీనీ గెలిపించాలని కోరారు. బొత్స ఝాన్సీ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ప్రభుత్వం అని కావునా ప్రజలందరూ జగన్ ని ముఖ్యమంత్రి చేయాలని అన్నారు. ఎన్నడూ లేని విధంగా 3 వేల కోట్ల రూపాయలతో భీమిలీ లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అవంతి చేశారని ఇది దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తు



పై ఓటు వేసి అవంతి శ్రీనివాసరావును, ఎంపీ. గా తనను గెలిపించాలని కోరారు. అనంతరం అక్కడ నుండి ఆర్.డి.ఓ కార్యాలయం వరకు వూరేగింపుగా వెళ్లిన అవంతి శ్రీనివాసరావు నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ ఆఫీసర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ , వై. వి.. సుబ్బారెడ్డి, కోలా గురువులు, ఎంపీపీ వాసురాజు, ఏ ఎమ్. సి. చైర్మన్ వై. సూర్యనారాయణ, కొప్పల ప్రభావతి, గాడు శ్రీను, వి. శ్రీకాంత్, యువజన నాయకులు ముత్తంశెట్టి నందీష్ బాబు, పార్టీ కార్పొరేటర్లు, ఎం.పి.పి లు, సర్పంచ్ లు, ఎంపి.టి.సి లు, వార్డు అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ శ్రేణులతో కిక్కిరిసిన పార్వతీపురం



**హర్షధ్వనాలు, జయ జయ నినాదాలతో హెూరెత్తిన ర్యాలీ..**

**కోలాహలంగా జోగారావు, తనుజారాణి నామినేషన్లు..**

పార్వతీపురం, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్.. బుధవారం పార్వతీపురం పట్టణం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు కార్యకర్తలు నడుమ పురవీధుల్లోని రోడ్లు కిక్కిరిసిపోయి ఔ రా నామినేషన్ల పర్వం అంటే ఎలా ఉంటుందా అని ప్రజలను సంబరం ఆశ్చర్యాలతో ముంచెత్తింది. పార్వతీపురం నియోజకవర్గం అసెంబ్లీ స్థానం నుండి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అలజంగి జోగారావుతో పాటు అరుకు పార్లమెంట్ స్థానం నుండి అదే పార్టీకి చెందిన ఎంపీ అభ్యర్థిని గుమ్మ తనుజారాణి ఇద్దరు ఒకేరోజు నామినేషన్ల దాఖలకు ముహూర్తాన్ని కేటాయించడంతో ఇరువురి నామినేషన్ల ఘటన పార్వతీపురం పట్టణంలో న భూతో నా భవిష్యత్తు అన్న మాదిరి ముచ్చట పడింది. ఉదయం 8 గంటల నుండి నియోజకవర్గ పరిధిలోని నలుమూలల నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పార్వతీపురం కేంద్రానికి చేరుకొని భారీ బైక్ ర్యాలీతో పాటు దాదాపు 10000 కార్యకర్తలు ఒకేసారి ర్యాలీ చేపట్టడంతో కార్యక్రమానికి మరింత జోష్ నింపింది.అడుగడుగునా ఎమ్మెల్యే జోగారావు అభ్యర్థన... ర్యాలీ మొదటి నుండి ముగింపు వరకు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అలజంగి జోగారావు శ్రేణులను ఉత్సాహపరుస్తూ పట్టణ పురవీధుల్లోని ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన దక్షిత సంక్షేమ పథకాల అమలు రాష్ట్ర అభివృద్ధి తీరు గమనంలోకి తీసుకొని మరో అవకాశాన్ని జగన్ ముఖ్యమంత్రిగా ఇవ్వాలని ఫ్యాన్ గుర్తుపై ప్రేమగా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థిస్తుండడం ప్రజలను ఆకట్టుకుంది. అలాగే ముందుగా నామినేషన్లను ఎమ్మెల్యే తాను నిర్ణయించుకున్న ముహూర్తం ప్రకారం పట్టణంలోని సిద్ధి వినాయక దేవాలయంలో స్వామి ఎదుట నామ పత్రాలను పెట్టి ప్రత్యేక పూజలను చేపట్టి అవిఘ్న విఘ్నేశ్వరుని తన నామినేషన్ నుండి గెలుపు వరకు ఎటువంటి అడ్డంకులు ఆటంకాలు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లాలని ప్రార్థిస్తూ అలాగే ప్రజల ఆశీర్వాదాలు మద్దతు తన పట్ల ఎల్లవేళలా నిలిచే విధంగా వారికి సేవ చేసే భాగ్యం కలిగేలా ఆశీర్వదించమని ప్రార్థిస్తూ ప్రచార కార్యక్రమాన్ని ఊరేగింపుతో ప్రారంభించారు. అడుగడుగునా ప్రజలు హర్షద్వానాలు, జయ జయ పలుకుతూ జోగారావు, తనుజ రాణి అభ్యర్థత్వానికి మద్దతు పలుకుతూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలి సీఎం గా జగన్ను మరల గెలిపించాలి అన్న నినాదాలతో పట్టణంలో ఓరెత్తించారు.

ఎంపీ అభ్యర్థి తనుజారాణి... ఎంపీగా పోటీ చేస్తున్న నన్ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మొదటి అవకాశం లోనే ఎంపీగా పోటీ చేసే భాగ్యాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి కల్పించారని ప్రజలంతా ఓటు వేసి ఎంపీగా గెలిపించి లక్ష్యాన్ని చేరుకునే విధంగా ఆశీర్వదించాలని ఎల్లవేళలా పార్లమెంటు పరిధిలో గల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని భరోసా పలికారు. అభ్యర్థుల వెనతులు కార్యకర్తల నినాదాలు నడుమ ప్రజలు మంత్రముగ్ధులై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపే విధంగా సమ్మతిని తెలపడంతో ఊరేగింపు కార్యక్రమం విజయవంతం అయ్యింది. అనంతరం ఎమ్మెల్యే జోగారావు 4 సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి పార్వతీపురం ఆర్డీవో కే హేమలతకు సమర్పించారు. అలాగే అరకు ఎంపీ అభ్యర్థి తనుజారాణి అరకు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో విశాఖపట్నం జడ్పీ చైర్ పర్సన్, తిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు ఇందుపూర్ గున్నేస్, కొండపల్లి రుక్మిణి, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ ,మంత్రి రవికుమార్ వాకాడ నాగేశ్వరరావు, నియోజకవర్గ పరిధిలో గల ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, జడ్పిటిసిలు ప్రజా ప్రతినిధులు ,నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మనాభం లో టిడిపికి గట్టి షాక్

భీమునిపట్నం, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వివక్ష చూపని పాలన కు భీమిలి లో నిరంతరం ప్రజా సమస్యలు పరిష్కారం చేసే అవినీతి లేని అవంతి శ్రీనివాసరావు పాలన నచ్చి పద్మనాభం మండలం పాండ్రంగి, నేరెళ్ళవలస పంచాయతీల నుంచి యంపిటిసి పాలూరి స్వామి నాయుడు, ఉప సర్పంచ్ శనపతి రాము నాయుడు, నేరెళ్ళవలస వార్డు సభ్యులు సారిక జయరాం వాళ్ళ అనుచరులు మొత్తం పాండ్రంగి పూజించి 300 మంది అలాగే నేరెళ్ళవలస నుంచి 50 మంది టిడిపి కార్యకర్తలు కంటుభోతు రాంబాబు, సుంకరి గిరి, కోరాడ లక్ష్మణ రావు ఆధ్వర్యంలో వైవి సుబ్బారెడ్డి, అవంతి శ్రీనివాసరావు సమక్షంలో వైసిపి పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది.ఆయన చేరికను వైవి సుబ్బారెడ్డి, అవంతి శ్రీనివాసరావు స్వాగతించగా పద్మనాభం మండలం వైసిపి శ్రేణులు బలపరచడం జరిగింది. చేరికపై పాలూరి స్వామి నాయుడు మాట్లాడుతూ మొదటినుంచి మాది టిడిపి పార్టీ నేపద్యం. మేమంతా మా టిడిపి పార్టీ కోసం పని చేయడం జరిగింది.మొన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో టిడిపి పార్టీ తరుపున పాండ్రంగి 2 యంపిటిసి గా పోటీ చేయడం జరిగింది.ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో భీమిలి లో గంటా శ్రీనివాసరావు టిడిపి తరుపున పోటీ చేస్తుండంతో ఆయన నియోజకవర్గం లో ప్రజలు కు గాని, సమస్యలు పరిష్కారం కు గాని ఏనాడు మొఖం చూపే దాఖలాలు లేని పరిస్థితి అంతేకాక ఆయన పాలన అంతా కబ్జాలు మయం ఆయన పాలనలో టిడిపి నాయకులు, కార్యకర్తలు మాత్రమే బాగుపడతారు. ప్రజలు బ్రతుకులు చితికిపోయే పరిస్థితి నెలకొంటుంది. అటు వంటి నాయకుడు తో నడవడం ఇష్టం లేక ఏ నియోజకవర్గం లో నిలబడినా నిరంతరం ప్రజలు మధ్యకు వెళ్ళి వారి బాగోగులు చూసి సమస్యలు పరిష్కారం చేయడమే కాక అందరిని ఆప్యాయంగా పలకరించి,మచ్చుకైనా అవినీతి అనేది లేని అవంతి శ్రీనివాసరావు వెంట నడవాలని నేనే నాతో పాటు నా అనుచరులు ఆయన సమక్షంలో బుధవారం వైసిపి పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది.మే 13న జరగబోయే శాశనసభ ఎన్నికల్లో పంచాయతీ నాయకులు మేమంతా కలిసికట్టుగా పని చేసి అవంతిని గెలిపించి జగన్ మోహన్ రెడ్డి కి బహుమతిగా అందిస్తామన్నారు.

## వైసిపిఎమ్మెల్యే అభ్యర్థి అదీప్ రాజ్ తరుపున ప్రచారం



పరవాడ ఏప్రిల్ 24 మేజర్ న్యూస్: మండలంలో గల వాడచీపురుపల్లి లో వైఎస్ఆర్సీపీ ఎంఎల్ఏ అభ్యర్థి అన్నం రెడ్డి అదీప్ రాజ్ కు మద్దతుగా పెందుర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇంచార్జి అన్నం రెడ్డి అజయ్ రాజ్ ,వారి తండ్రి అన్నం రెడ్డి సత్యనారాయణ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదీప్ కు ఓటు వేయడం ద్వారా ఈ ప్రాంత%శీ% మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందని అన్నారు. తప్పనిసరిగా వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే, ఎంపీఅభ్యర్థులను ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నీలమ్మ పరస మహెూత్సవంలో "వాసుపల్లి" గణేష్ కుమార్



జీవీఎంసీ 35 వార్డులో శ్రీ పువ్వుల సందు శ్రీ నీలమ్మ అమ్మవారు పరస మహెూత్సవానికి మంగళవారం వాసుపల్లి గణేష్ కుమార్ హాజరయ్యారు. ఈ మేరకు ఆలయ కమిటీ వాసుపల్లి కి పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనస్వాగతం పలికారు. పులి వేషాలు, మహిళల కోలాటం, పలు సాంస్కృతి కార్యక్రమాలతో స్వాగతించారు. అమ్మవారికి పూజలు చేసి హారతులిచ్చారు. ఆలయ కమిటీ బద్రి, దేముడు బాబు, రాంబాబు పరమేష్ స్వాగతం పలికారు. 35వ వార్డు వైసిపి అధ్యక్షుడు అలుపున కనక రెడ్డి, ఆది విష్ణు రెడ్డి వాసర్ల సుబ్రహ్మణ్యం , జే సూర్య నారాయణ (సుధా) వైసిపి నాయకులు రూపా తదితరులు పాల్గొన్నారు.

## మరో రెండు సెట్లు నామినేషన్ అందజేసిన చేసిన కేకే రాజు

అక్కయ్యపాలెం మేజర్ న్యూస్ ఏప్రిల్ 24విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు ఈనెల 19వ తేదీన నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం మరో రెండు సెట్లు నామినేషన్ ను సీతమ్మధార ఎంఆర్ఓ ఆఫీస్ లో గల రిటర్నింగ్ ఆఫీసర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేకే రాజు తో పాటు ఆయన సతీమణి సుమ హాజరయ్యారు.

## పెందుర్తి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పంచకర్ల నామినేషన్

పరవాడ (పెందుర్తి), ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ పెందుర్తి నియోజకవర్గం ఉమ్మడి కూటమి జనసేన పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు బుధవారం నామినేషన్ వేశారు. అంతకు ముందుగా పెందుర్తి నియోజకవర్గంలో గల పెందుర్తి ,పరవాడ, సబ్బవరం, పెదగంట్యాడ మండలాల నుండి భారీగా తరలివచ్చిన జనసేన, తెలుగుదేశం ,బిజెపి నాయకులు, కార్యకర్తల జన సందోహంతో పెద్ద ఎత్తున పెందుర్తి తాసిల్దార్ కార్యాలయం చేరుకుని తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి శేష శైలజ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి కూటమి మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా జగన్నాథరావు,మసవరపు అప్పలనాయుడు, కన్నూరు వెంకటరమణ, జనసేన నాయకులు పంచకర్ల ప్రసాద్, మోటూరు సన్యాసినాయుడు, బుగుడు రామ గోవింద్ ,బొడ్డపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దాసన్న నామినేషన్ కి భారీగా తరలిరావాలి.

నరసన్నపేట ఏప్రిల్ 24 (మేజర్ న్యూస్ )వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు, స్థానిక అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ నామినేషన్ కు భారీ స్థాయిలో అభిమానులలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని వైయస్ఆర్సీపీ జోనల్ ఇన్చార్జి, పోలాకి జెడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు. 25న గురువారం ఉదయం 9గంటలకు పోలాకి మండలం మబగాంలో ధర్మాన కృష్ణదాస్ నివాసం నుంచీ భారీ ఊరేగింపుగా మాకివలస, దేవాదిల మీదుగా సత్యవరం జంక్షన్ కు చేరుకుంటారని, అక్కడి నుంచి నరసన్నపేట పట్టణంలో నామినేషన్ దాఖలు చేయడానికి వెళ్తారని తెలిపారు. ఈ కీలక ఘట్టంలో పాలుపంచుకోవడానికి అన్ని శ్రేణుల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## జి తెలుగులో హనుమాన్

విశాఖపట్నం,ఏప్రిల్ 23: థియేటర్, ఓటీటీలోనూ ప్రేక్షకులను ఆకట్టుకున్న సినిమా హనుమాన్, డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో నిర్మాత నిరంజన్ రెడ్డి సమర్పణలో రూపొందిన సినిమా వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ జీ తెలుగు అందిస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు బుల్లితెరపై హనుమాన్ ఆగమనం ఈ ఆదివారం ఏప్రిల్ 28 సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుందన్నారు ఆకట్టుకునే కథ, యాక్షన్ సిక్వెన్స్, హనుమంతు, మీనాక్షి ల ప్రేమ వంటి అంశాలతో ఆసక్తికరంగా సాగే ఈ సినిమా ప్రేక్షకులను ప్రతిక్షణం ఉత్కంఠకు గురిచేస్తుందనడంలో సందేహం లేదని . ప్రేమ, ధైర్యం, దైవత్వంతో ముడిపడి ఉండే హనుమాన్ సినిమా ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుందన్నారు హనుమాన్తో సినిమా తో పాటు మరిన్ని సర్ప్రైజ్లను అందిస్తోందని ఇందులో భాగంగా నిర్వహిస్తున్న సెల్ఫీ కాంటెస్ట్లో పాల్గొని కళ్లుచెదిరే కిచెన్ ఐటెమ్స్ను బహుమతులుగా పొందవచ్చన్నారు ఇందుకోసం మీ పిల్లలకి ఇష్టమైన సూపర్హీరో గెటప్ వేసి వారితో ఒక సెల్ఫీ తీసుకుని 9966034441 నెంబర్కి మిస్డ్ కాల్ ఇవ్వాలి, లేదంటే టీవీ స్క్రీన్పైన కనిపించే క్యూ ఆర్ కోడ్ని స్కాన్ చేసి కూడా సెల్ఫీని అప్లోడ్ చేయవచ్చని . విజేతల వివరాలను హనుమాన్ సినిమా ప్రసార సమయంలో ప్రకటిస్తారన్నారు